

నేటి దినపత్రిక

సూర్య

ఉత్తరాంధ్ర

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం
శ్రీకాకుళం

ఆదివారం
16-6-2024
పేజీలు 7


## మూడో విడత
# గంధం తీతకు రంగం సిద్ధం





**విశాఖపట్నం, జూన్ 15, మేజర్‌న్యూస్:** శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి వారి దేవాలయంలో మూడో విడత గంధం అరగదీత ప్రక్రియకు రంగం సిద్ధమైంది. ప్రతీ ఏటా నాలుగు విడతలుగా స్వామివారికి శ్రీ గంధం సమర్పణ చేయడం సంప్రదాయంగా వస్తున్న విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో వైశాఖ శుద్ధ తదియ సందర్భంగా స్వామివారు నిజరూప దర్శనం అనంతరం ముడు మణుగుల గంధాన్ని తొలివిడతగా సమర్పించిన విషయం తెలిసిందే. వైశాఖ పౌర్ణమి నాడు రెండో విడతగా మరో మూడు మణుగుల గంధం సమర్పణ చేసారు. జ్యేష్ఠ పున్నమి సందర్భంగా ఈనెల 22 వ తేదీన మూడో విడత చందన సమర్పణ చేయనున్నారు. ఈమేరకు 32 కిలోల గంధం చెక్కలను అరగదీతకు అనువుగా ముక్కలు కోసి సిద్ధం చేశారు. బేడా మండపంలో రాళ్ళు ఏర్పాటు చేశాడు. ఆదివారం ఉదయం అరగదీత ప్రక్రియ సంప్రదాయంగా ప్రారంభంకానుంది.

# ఏపీలో మొదలైన ప్రజాపాలన
## మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్



**పాడేరు, జూన్ 15, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు ఆయుష్ ఆరోగ్యంతో బాగుండాలని గిరిజనుల ఆరాధ్య దైవం మోదకొండమ్మ అమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో సైకో పాలన పోయిందిని, ప్రజా పాలన మొదలైందని రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసం పాటుపడే నాయకుడు ఒక్క చంద్రబాబుయే అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగులకు తీపి కబురు గా మెగా డీఎస్సీ 16,347 పోస్టులకు మొదటి సంతకం పెట్టారని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు కోసం రెండోవ సంతకం పెట్టారని, అవ్వతాతలకు పెన్షన్ రూ 4000/- ఇచ్చేందుకు మూడో సంతకం పెట్టారని,పేదోళ్లకు కడుపు నిండా రూ 5. లకే అన్నం పెట్టడానికి అన్నా క్యాంటీన్ కోసం నాలుగవ సంతకం పెట్టారని, నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కోసం వారిలో నైపుణ్యాన్ని గుర్తించడానికి వీలుగా స్కిల్ సెన్సెక్స్ కోసం ఐదవ సంతకం చేశారని అన్నారు. అనంతరం కార్యకర్తలకు స్వీట్స్ పంచి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్, తో పాటు పాడేరు మాజీ ఎంఎల్ఏ గిడ్డి ఈశ్వరి,అరకు పార్లమెంట్ స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు, అధికార ప్రతినిధి బాకూరు వెంకట రమణ రాజు, టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు తమర్ల. సత్యనారాయణ,డుంబ్రిగూడ మండల అధ్యక్షుడు తుడుము. సుబ్బారావు, గూడ సర్పంచ్ జ్ఞాన ప్రకాష్, ముంచింగిపుట్ మండల ప్రధాన కార్యదర్శి జగత్ త్రాయ్,హుకుంపేట మండలం ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం, అరకు మిగతా 2లో

# అనకాపల్లిని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతా
## - ఎన్నికల హామీల్ని నెరవేరుస్తా -అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్



**అనకాపల్లి, జూన్ 15, మేజర్‌న్యూస్:** అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంతో బాటు, పరిధిలో ఉన్న 7 శాసనసభ నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తానని, తాను ఎన్నికలలో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తానని అనకాపల్లి ఎంపి సిఎం రమేష్ తెలిపారు. శనివారం అనకాపల్లి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు తరువాత తక్షణమే సర్టిఫికెట్ తీసుకుని ఢిల్లీకి వెళ్లానని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మూడవ సారి ఢిల్లీలో ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నూ, ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు నాలుగవ సారి ప్రమాణ స్వీకార కార్యక్రమంలోనూ పాల్గొని అనకాపల్లి చేరుకున్నానని వివరించారు. తనను గెలిపించిన అనకాపల్లి పార్లమెంట్ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. తాను తిరుమల వెళ్లి దర్శనం చేసుకుని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానని తెలిపారు. టిడిపి, జనసేన, బిజెపిల ఉమ్మడి కూటమి ప్రభుత్వ హయాంలో సుదీర్ఘ రాజకీయ అనుభవం గల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు పునరావృతమవుతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. అనకాపల్లి ప్రజలు మళ్లీ సిఎం రమేష్ నే కావాలని అనుకునే విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ మిగతా 2లో

# దేవరాపల్లిలో ఈదురు గాలులతో కూడిన వర్షం
## - నేలకు ఒరిగిన చెట్లు, విద్యుత్తు స్తంభాలు
## - కటిక చీకట్లో గ్రామాలు



**దేవరాపల్లి, జూన్ 15, మేజర్‌న్యూస్:** మండలంలోని శనివారం మధ్యాహ్నం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ వర్షానికి మండలంలోని పలు గ్రామాలలో చెట్లు, విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ కు వరి ఆకుమడులు సిద్ధం చేశారు. మరికొన్నిచోట్ల ఈ వరి నారుమడులు సిద్ధం చేస్తూ ఉన్నారు. విద్యుత్తు తీగలపై పడ్డ చెట్లను తొలగించేందుకు విద్యుత్ శాఖ సిబ్బంది యుద్ధ ప్రాతిపాదికన పనులు ప్రారంభించారు.

# ఘనంగా ఆచార్య జీఎస్ఎన్ రాజు పుట్టినరోజు



**విశాఖపట్నం, జూన్ 15, మేజర్‌న్యూస్:** సెంచూరియన్ యూనివర్సిటీ ఛాన్సలర్ ఆచార్య జిఎస్ఎన్ రాజు పుట్టినరోజు వేడుకలు శనివారం నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి కిసాన్ మోర్చా కోశాధికారి రాంపాల్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ఆచార్య రాజుకు ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి, సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి సింహాద్రినాధుని చిత్రపటాన్ని అందజేశారు. వీరితో పాటు పలువురు పూర్వ విద్యార్థులు, ప్రముఖులు పాల్గొని ఆచార్య జిఎస్ఎన్ రాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. 12 సంవత్సరాలుగా ఆంధ్ర విశ్వవిద్యాలయంతో పాటు సెంచరీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా పనిచేస్తున్న ఆచార్య మిగతా 2లో

## పెందుర్తి నియోజకవర్గం
# ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం
## ఎంపీ రమేష్, ఎమ్మెల్యే పంచకర్ల



**పరవాడ, జూన్ 15, మేజర్‌న్యూస్:** పెందుర్తి నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపిస్తామని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ,పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబులు అన్నారు. శనివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయం వద్ద కూటమి తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులతో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆత్మీయ సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ మాట్లాడుతూ పెందుర్తి నియోజకవర్గంలో గల పరవాడ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కావలసిన అభివృద్ధిని చేసి మిగతా 2లో

# ఎంపీ సీఎం రమేష్‌కు వంశీకృష్ణ శుభాకాంక్షలు



**అనకాపల్లి, జూన్ 15, మేజర్‌న్యూస్:** అనకాపల్లి లోక్ సభ ఎంపీ శ్రీ సిఎం రమేష్‌ని జనసేన విశాఖ నగర అధ్యక్షులు మిగతా 2లో

# హోం మంత్రి అనితకు పేటలో ఘన స్వాగతం



**పాయకరావుపేట, జూన్ 15, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు వంగల పూడి అనిత హోమ్ మినిస్టర్ గా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత మొదటి సారిగా పాయకరావుపేట విచ్చేసిన సందర్భంగా నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఉత్తరాంధ్ర ముఖద్వారం పాయకరావుపేట పాండురంగ స్వామి గుడి వద్ద నుంచి హోమ్ మినిస్టర్ అనిత విజయోత్సవ ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ ప్రారంభోత్సవానికి ముందు అనిత పాండురంగ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టిడిపి,బిజెపి,జనసేన నాయకులు, కార్యకర్తలు,అభిమానులు జేజేలు మధ్య వంగలపూడి అనిత విజయోత్సవ ర్యాలీ ప్రారంభమైంది. విజయోత్సవ ర్యాలీలో అడుగు అడుగున పెద్ద పెద్ద గజమాలలతో మిగతా 2లో

# సైకో పాలన పోయింది.. సైకిల్ పాలన వచ్చింది
## : మంత్రి సంధ్యారాణి



**సాలూరు, జూన్ 15, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో సైకో పాలన పోయింది సైకిల్ పరిపాలన రావడం జరిగిందని రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి అన్నారు శనివారం ఉదయం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు తీసుకొని వచ్చి తన నివాస గృహము వద్ద పత్రిక విలేకరులతో మాట్లాడుతూ సాలూరు నియోజకవర్గం పరిధిలో ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు నా సేవ గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రిగా బాధ్యతలు అప్పగించారని అన్నారు అంతమందికి కులాలు మతాలు పార్టీలతో సంబంధం లేకుండా ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తామని హా ఇచ్చారు నియోజకవర్గం పరిధిలో రైతులకు సాగునీరు అందించడానికి అందించడానికి కృషి చేస్తామని అన్నారు నదులు ద్వారా నీటిని వినియోగించి మినీ రిజర్వాయర్లు ఏర్పాటు చేసి గిరిజన గిరిజనేతర రైతులకు సాగునీరు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు భారతదేశానికి వెన్నెముక రైతు అని అన్నారు రైతులకు ప్రభుత్వ పరంగా వచ్చేనా యంత్ర పరికరాలు సబ్సిడీ విత్తనాలు అందే విధంగా కృషి చేస్తామని అన్నారు రాయితీలు కల్పిస్తామని అన్నారు సాలూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు కనీస సౌకర్యాలు తాగునీరు వ్యక్తిగత మరుగుదొడ్లు సిసి రోడ్లు కాలువలు నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు సాలూరు పట్టణ ప్రజలకు రుణపడి ఉంటామని అన్నారు ప్రజలకు సమస్యలు ఉంటే స్వయంగా వచ్చి సమస్యలు తెలియజేస్తే సంబంధిత శాఖ అధికారులకు తెలియజేసి సమస్యలు మిగతా 2లో

# పెందుర్తి నియోజకవర్గం ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

(మొదటి పేజీ తరువాయి)

చూపిస్తామని అన్నారు. పరవాడను మరింత అభివృద్ధి చేసేందుకు తాను పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సూచనలు సలహాలతో అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లేందుకు పని చేస్తానని అన్నారు. అనకాపల్లి ఎంపీ కార్యాలయంలో తాను లేదా తన ప్రతినిధి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. పారదర్శకమైన పాలన అందించేందుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషికి తమ వంతు సహాయంగా అభివృద్ధిలో తాము కూడా పాల్గొని పాల్గొంటామని అన్నారు .ఈ సమావేశంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన పెందుర్తి నియోజకవర్గం లో ముఖ్యంగా పరవాడ మండల ప్రజలను జీవితాంతం గుర్తు పెట్టుకుంటారని అంటూ తన కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. పరవాడ మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు స్థానిక నాయకుల సూచనలు సలహాలు తీసుకుని పనిచేస్తామన్నారు. కూటమి జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు కార్యకర్తలకు తాను అండగా నిలుస్తానని అన్నారు .గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందని వీటిని భారీగా చేపట్టి అభివృద్ధి చేస్తామని అన్నారు. స్థానిక యువతకు పరిశ్రమల్లో ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో పెందుర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గండి బాబ్జి ,మాజీ ఎమ్మెల్సీ మాధవ్ తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీపీలు పైలా జగన్నాథరావు, మాసవరపు అప్పల నాయుడు, నీల బాబు తో పాటు జనసేన పార్టీ నాయకులు సన్యాసినాయుడు, బోద్దపు శ్రీనివాస్ బుగుడు గోవింద్ తదితరులతో పాటు పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హెూం మంత్రి అనితకు
## పేటలో ఘన స్వాగతం

(మొదటి పేజీ తరువాయి)

అనితను ఘనంగా సన్మానించి బ్రహ్మరథం పట్టారు.పాయకరావుపేట మెయిన్ రోడ్డు మీదగా కొనసాగిన విజయోత్సవ ర్యాలీ పెనుగొల్లు ధర్మవరం మీదగా అడ్డరోడ్ నుండి నక్కపల్లి ఉప్మాక వెంకటేశ్వర స్వామి దర్శనం అనంతరం నక్కపల్లి క్రిష్ టౌన్షిప్‌లో హెూమ్ మినిస్టర్ అనిత స్వగృహానికి చేరుకుంటుంది.ఈ విజయోత్సవ ర్యాలీలో టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు,పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శీను,కంకిపాటి వెంకటేశ్వరరావు, గొర్రెల రాజబాబు,యాళ్ళ వరహాల బాబు,జనసేన నాయకులు తోట నగేష్,మజ్జురి నారాయణరావు, మల్లపురెడ్డి రమాకుమారి, గిరిధర్,జూరెడ్డి ప్రసాద్, గొల్లపల్లి నాగు, టిడిపి, బిజెపి,జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సైకో పాలన పోయింది..
## సైకిల్ పాలన వచ్చింది

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యలు ఉంటే పత్రిక మిత్రులు తెలియజేస్తే సమస్యను పరిష్కారం చేస్తానని అన్నారు శనివారం ఉదయం జిల్లా అన్ని శాఖలు అధికారులు నియోజకవర్గ ప్రభుత్వ ఉద్యోగులు అంతమంది మంత్రి కి అభినందనలు తెలిపారు ఐసిడిఎస్ పిడి పిఓ అంగన్వాడి కార్యకర్తలు సాలువులతో సన్మానం చేశారు మంత్రికి అభినందనలు తెలిపారు శనివారం ఉదయం మంత్రి నివాస గృహం వద్ద పండగ వాతావరణం ఏర్పడింది సాలూరు పాచిపెంట మెంటాడ మండలాల నుండి టిడిపి పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు అభినందనలు తెలిపారు.

## ఎంపీ సీఎం రమేష్‌కు
## వంశీకృష్ణ శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు శాసనసభ్యులు శ్రీనివాస్ గ్రాండ్ బే హెూటల్ లో శాలువా వేసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి సభ్యులు ఘన విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విశాఖ నగరంలో కూట మి మరింత బలోపేతం చేయుటకు పలు అంశాలపై ఇరువురు చర్చించారు. విశాఖ మరింత అభివృద్ధికి పలు ప్రణాళికలు రూపక ల్పన చేయాలని కోరారు. అనం తరం ఎం రమేష్ రాష్ట్ర చరిత్రలో అత్యధిక ఓట్ల శాతంతో గెలుపొందిన ఎమ్మెల్యే వంశీకృష్ణని శాలువా వేసి సన్మానించారు. కార్యక్రమం లో పెద్దలు మాధవ్, వేణు, సునీల్, జగన్, శ్రీధర్ పాల్గొన్నారు.

## ఏపీలో మొదలైన ప్రజాపాలన

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంట్ మహిళా కార్యదర్శి సత్యవతి,హుకుంపేట ఎంపీటీసీ కొమ్మ.రమ, అర కు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ప్రసాద్, అరకు అసెంబ్లీ తెలు గు యువత ప్రధాన కార్యదర్శి రమేష్, పార్లమెంట్ టిఎన్ టి యుసి ప్రధాన కార్య దర్శి మండ్యగురు స్వామి, స్టేట్ తెలుగు యువత కార్యదర్శి సురేష్, క్లస్టర్ ఇంచార్జీ లు మురళి, త్రినాధ్, యూనిట్ ఇంచార్జీ లు అప్పలరాజు, కిషోర్, లైకోన్, రామా రావు, శేషు, జక్కయ్య, టీడీపీ సీనియర్ నాయకులు చల్లంగి. లక్ష్మణావు, కిడారి. భీంబాబు, మహిళా నాయకులు చల్లంగి. జ్ఞానేశ్వరి,టీడీపీ నాయకులు అశోక్, కృష్ణ, అచ్చి బాబు, ఆనంద్, చెప్పులి.శంకర్, మాజీ సర్పంచ్ రామలింగం, మాజీ సర్పంచ్ కూడా. వెంకటరావు, మోహనరావు, గోపాల్, వార్డు వైస్ సర్పంచ్ రాంబా బు, సభ్యులు రాంబాబు, ఐటీడీపీ కో ఆర్డినేటర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆచార్య
## జీఎస్ఎన్ రాజు పుట్టినరోజు

(మొదటి పేజీ తరువాయి)

జిఎస్ఎన్ రాజుకు వారి సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం గవర్నర్ పదవిని ఇవ్వాలని పలువురు విద్యార్థులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగానే ఆచార్య జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ విద్యార్థులంతా చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు. చదువుకునేది నిరంతర ప్రక్రియని ఎంత వయసు వచ్చినా చదువుకోవచ్చునని ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏయు విద్యార్థి నాయకులు, ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత కుమార్,ఏయు ఐక్య విద్యార్థి ఫ్రంట్ అధ్యక్షుడు శాంతిభూషణ్, అడపా పవన్, పొట్నూరు వెంకట కృష్ణారావు, సనపల తిరుపతిరావు, ప్రసాద్ తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టారు.

## అధిక ధరలకు విక్రయిస్తే
## చట్టపరమైన చర్యలు తప్పవు
### మండల వ్యవసాయ అధికారిణి కాంతమ్మ



దేవరాపల్లి, జూన్ 15, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలు ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ గాను వరి విత్తనాలు మొదలగు ఎరువులు అమ్మకాలు జరుపుతున్న విషయం తెలిసిందే. ఈ అమ్మకాలపై మండల వ్యవసాయ అధికారిణి ఎల్ వై కాంతమ్మ శనివారం ఈ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రతి ఎరువుల దుకాణం బయట ధరల పట్టికను తప్పక అమర్చాలని అధిక ధరలకు విక్రయించినట్లు రైతుల ఫిర్యాదు చేసిన వెంటనే ఆ దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతు ఆ షాపు నుంచి బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని ఆమె రైతులకు సూచించారు.

## అక్రమంగా తరలిస్తున్న తాబేలు పట్టివేత



పాడేరు, జూన్ 15, మేజర్‌న్యూస్: అల్లూరి సీతారామ రాజు జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలోని ఫోక్స్ పేట ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని రామచంద్ర పురం నుండి ఒరిస్సా కు తాబేళ్ల అక్రమరవాణా జరుగుతుందని తమకు రాబడిన సమాచారం మేరకు రేంజ్ అధికారి తన సిబ్బందితో ఒక కారు చెక్ పోస్ట్ వద్ద ఆపేందుకు ప్రయత్నించగా ఆపకుండా వెళ్ళిపోడంతో అనుమానం వచ్చిందని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ఆ వాహనాన్ని వెంబడించగా ఇద్దరు వ్యక్తులు రంపచోడవరం సుద్దగొమ్మి గ్రామ సమీపంలో కారు నుండి దిగి వెళ్లిపోయారని కారును తనిఖీ చేయగా దానిలో 13 గొనేశంచుల్లో సుమారు 397 తాబేళ్ల గుర్తించామని అన్నారు. వీటిని తాబేళ్ల పాపికొండలు అభయారణ్యం లో సురక్షితమైన ప్రదేశంలో విడిచిపెడతామని డీఎఫ్ఓ నరేంద్ర మీడియాకు తెలిపారు. వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు అన్ని శాఖల అధికారులు తమకు సహకరించాలని కోరారు.

## మంత్రివర్గంలో యాదవులకు సముచితస్థానం
### హర్షం వ్యక్తం చేస్తున్న యాదవ సంఘం



కే కోటపాడు, జూన్ 15, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ యాదవ కులాలకు సముచిత స్థానం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు అభినం దనలు తెలుపుతున్నామని, కే. కోటపాడు మండల యాదవ సంఘం అధ్యక్షులు నంబారు అప్పారావు శనివారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఆయన మాట్లాడు తూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తెలుగుదేశం పార్టీలో రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలుపొందిన గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా చంద్రబాబు నియమించడం పట్ల అభినందిస్తున్నట్లు ఆయన అన్నా రు. మంత్రివర్గంలో కూడా యాదవ కులానికి చోటు కల్పించడం పట్ల మండల యాదవ సంఘం తరపున శుభాభినందనలు తెలియజేస్తున్నట్లు నంబరు అప్పారావు తెలిపారు.

## జాబ్‌మేళాకు 89 మంది హాజరు



విజయనగరం బ్యూరో, జూన్ 15, మేజర్‌న్యూస్: జాబ్ డీలర్స్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఉద్యోగాల భర్తీ కోసం, జిల్లా ఉపాధి కల్పనాశాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఐటిఐలో శనివారం నిర్వహించిన జాబ్‌మేళా కు 89 మంది హాజరయ్యారు. వీరిలో 42 మందిని తదుపరి రౌండ్ కి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి డి.అరుణ, ఏఎంలు కె.రామచంద్రరావు, కె.లక్ష్మణరావు, హెచ్చార్ సందీప్, యంగ్ ప్రొఫెషన్ ఎం.యశ్వంత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ పనితీరు భేష్



దేవరాపల్లి, జూన్ 15, మేజర్‌న్యూస్: పెదనందిపల్లి వాసవి క్లబ్ పనితీరు బాగుందంటూ అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షులు కె.రవిచంద్రన్ కొనియాడారు. క్లబ్ స్థాపించిన అనతికాలంలోనే వాసవిమాత ఆలయాన్ని నిర్మించడ మెచ్చుకోదగిన విషయమన్నారు. ఈ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆయన శనివారం ఆవిష్కరించారు. అంతకుముందు అమ్మవారి ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వాసవి క్లబ్ సేవలు విస్తరించానన్నారు. మానవసేవే మాధవసేవ అనే నినాదానికి సార్ధకత చూకూర్చే విధంగా ప్రతి సభ్యుడు కృషి చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నరు వై. నరసింగరావు, జోన్ చైర్మన్ పి. రామకృష్ణ, వాసవి క్లబ్, వనిత క్లబ్ సభ్యులు నాగ అప్పారావు, శ్రీనివాసరావు, రాజు, రోహిణి, లావణ్య, సాయిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అప్రెంటీస్‌కు 33 మంది ఎంపిక



విజయనగరం బ్యూరో, జూన్ 15, మేజర్‌న్యూస్: జిల్లాలోని వీ టి అగ్రహారం లో ఉన్న ప్రభుత్వ ఐటిఐలో శనివారం ఉదయం మేదో సర్వో అప్రెంటిస్ షిప్ క్యాంపస్ డ్రైవ్ లో 33 మంది ఎంపికయ్యారు. ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ టి.వి. గిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఆఫీసర్ జి.రామాచారి, ఇతర సిబ్బంది, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఇప్పటికే ఐ టి ఐ ట్రేడ్ లు పాసైన వారికి, 2024 విద్యా సంవత్సరం ట్రైనింగ్ పూర్తి చేసుకుంటున్న విద్యార్థులు కూడా ఈ క్యాంపస్ డ్రైవ్ లో అప్రెంటేస్ కు ఎంపిక చేశారు.

# అనకాపల్లిని అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతా

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చారు. అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో కేంద్రీయ విద్యాలయాలను తీసుకురావడానికి కృషి చేస్తున్నానని తెలిపారు. కేంద్రం రైల్వే జోన్ ను మంజూరు చేసినా గత రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నంలో స్థలం ఇవ్వకపోవడం వలన ఏర్పాటుకాలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా రమేష్ తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం తప్పకుండా స్థలం కేటాయిస్తుందని, రైల్వే జోన్ కూడా సాకారమవుతుందని చెప్పారు. ఎన్నికల సమయంలో చాలా మంది తాను బయటి ప్రాంతం నుండి వచ్చానని, ఇక్కడ ఎలా అభివృద్ధి చేస్తాడని దుష్ప్రచారం చేసారని విమర్శించారు. వారందరికీ సమాధానం చెప్పే విధంగా అనకాపల్లిలోనే తాను నివాసాన్ని ఏర్పాటు చేసుకుంటానని ప్రకటించారు. గత 5 సంవత్సరాలలో జగన్ చేసిన అరాచకానికి ప్రజలు మంచి తీర్పు ఇచ్చారని, భవిష్యత్ లో ఈ కూటమికి 25 నుంచి 25 ఎంపి సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఐదేళ్లలో ఆంధ్ర ప్రదేశ్‌లో జగన్ మోహన్ రెడ్డి చేసిన అన్ని చర్యలపై చట్టపరమైన విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై కూటమి చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. మన రాష్ట్రంలో ఐపీఎస్ లే లేరన్న విధంగా వాసుదేవన్ రెడ్డి, వెంకట రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి లాంటి వారిని తీసుకువచ్చి లా అండ్ ఆర్డర్‌ను పూర్తిగా ధ్వంసం చేశారని దుయ్యబట్టారు. అలాగే ఫైనాన్స్ విభాగం కెవివి సత్యనారాయణతో బాటు ధనుంజయ రెడ్డి లాంటి వారి గుప్పిట్లో పాలనను పెట్టుకుని చెలరేగిపోయారని వారందరిపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రమేష్ హెచ్చరించారు. ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ వైసీపీ నుంచి వచ్చే వారిని తీసుకోవడానికి కూటమి డంపింగ్ యార్డ్ కాదని, ఐదేళ్లు రాష్ట్రాన్ని నష్టపరిచి దాచుకోవడానికి, దోచుకోవడానికి వచ్చేవారిని కూటమిలో చేర్చుకునే ప్రసక్తే లేదని, ఈ విషయంలో వస్తున్న వదంతులను నమ్మవద్దని రమేష్ స్పష్టం చేశారు.

పార్లమెంటులో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను వైసిపి అడ్డుకుంటుందని చెప్పిన జగన్, ముందు తన పార్టీ రాజ్యసభ సభ్యులను కాపాడుకోవాలని హితవు పలికారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారంతో అనకాపల్లి జిల్లాలో పరిశ్రమలు తీసుకొచ్చి స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలిపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పీవీయన్ మాధవ్, మాజీ ఎమ్మెల్సీ బుద్దనాగజగదీష్, టీడీపీ జిల్లా అధ్యక్షులు తాతయ్యబాబు, బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరావు, దాడి రత్నాకర్, మీడియా కోర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జంతు సంక్షేమచట్టాలను
## ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
### పశు సంవర్ధకశాఖాధికారి డాక్టర్ విశ్వేశ్వర్రావు

విజయనగరం బ్యూరో, జూన్ 15, మేజర్‌న్యూస్: ఈనెల 17వ తేదీన నిర్వహించే బక్రీద్ పండుగ రోజు జిల్లాలో అక్రమంగా పశు వథ, అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలను తీసుకోవడం జరుగుతుందని జిల్లా పశు సంవర్ధకశాఖాధికారి డాక్టర్ ఎ.విశ్వేశ్వర్రావు ఒక ప్రకటనలో హెచ్చరించారు. ప్రతీఒక్కరూ తప్పనిసరిగా జంతు సంక్షేమ చట్టాలను పాటించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రిజర్వేషన్ అండ్ ప్రొహిబిషన్ ఆఫ్ స్లాటరీ యాక్ట్-1977 అండ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫ్ యానిమల్ రూల్స్ 1978, 2001 ప్రకారం, జంతు సంక్షేమ చట్టాలను ఉల్లంఘించినవారిపై చట్టపర మైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దీనిపై జిల్లాలోని పశు సంవర్ధక శాఖాధికారులు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు దృష్టి సారించాలని సూచించారు.

## గెస్ట్ టీచర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విజయనగరం బ్యూరో, జూన్ 15, మేజర్‌న్యూస్: జిల్లాలోని తాటిపూడిలో వున్న ఏ.పి.బాలికల గురుకుల పాఠశాలలో గెస్ట్ టీచర్(పి.జి.టి) గా నియామకానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జె.ఎన్.సంధ్యాభార్గవి తెలిపారు. ఇంగ్లీషు, గణితం, భౌతిక శాస్త్రం సబ్జెక్టుల్లో పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. పై సబ్జెక్టుల్లో పి.జి., బి.ఎడ్. విద్యార్హత కలిగి బోధనలో అనుభవం ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు జూన్ 19వ తేదీలోగా తాటిపూడి లోని గురుకుల పాఠశాలలో స్వయంగా దరఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం 8712625024 మొబైల్ నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

## 17న వేణుగోపాలస్వామి కళ్యాణం



పద్మనాభం, జూన్ 15, మేజర్‌న్యూస్: మండలంలో పాండ్రంగి గ్రామంలో వేంచేసియున్న వేణుగోపాలస్వామి కళ్యాణంను ఈనెల 17వ తేదీన నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ప్రతి సంవత్సరం జ్యేష్ఠమాసం శుద్ధ ఏకాదశి నాడు స్వామివారి కళ్యాణం జరపడం పూర్వం నుండి వస్తున్న ఆనవాయితీ. అయితే 17న రాత్రి పది గంటలకు స్వామివారి కళ్యాణంను నిర్వహిస్తారని అర్చకులు చెప్పారు. ఈ మేరకు ఆలయ కమిటీ ప్రతినిధులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయానికి రంగులు వేసి ముస్తాబు చేసారు. ఈ కళ్యాణోత్సాలను విజయ వంతంచేయాలని కోరారు.

## రేవిడి గ్రామంలో భక్తి శ్రద్ధలతో
## కోదండ రామాలయ వార్షికోత్సవం



పద్మనాభం, జూన్ 15, మేజర్‌న్యూస్: మండలంలో రేవిడి గ్రామంలో ఉన్న కోదండరామస్వామిఆలయ రెండవ వార్షికోత్సవంను ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గంగరాజు,వెంకటరమణ ఆధ్వర్యంలో శనివారం గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సీతారాములకు పంచామృత అభిషేకాలు చేసారు. అనంతరం గ్రామ ప్రజలు ఉదయం నుండి సీతారాములకు విశేష పూజలు చేసారు. అలాగే మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ ,మాజీ అధ్యక్షుడు నగేషకుమార్, మండల తెలుగు యువత అధ్యక్షుడు కె.సత్యనారాయణ, టీడీపీ జిల్లా కార్యదర్శి మజ్జి నందీష స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసారు .ఈ సందర్భంగా మధ్యాహ్నం సుమారు ఐదు వేల మందికి అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి
## నివాళులర్పించిన వంగలపూడి అనిత



పాయకరావుపేట, జూన్ 15, మేజర్‌న్యూస్: హెూమ్ మినిస్టర్ వంగలపూడి అనిత శనివారం పాయకరావుపేటలో చేపట్టిన విజయోత్సవ ర్యాలీలో జిల్లా టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పల్లా విలియం కేరి, పాయకరావుపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బోడపాటి శ్రీను ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం హెూం మినిస్టర్ అనిత తో కలిసి భారత్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు.

## సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ



దేవరాపల్లి, జూన్ 15, మేజర్‌న్యూస్: మండల శివారు బోయిలకింతాడ పంచాయతీలో ఆ గ్రామ సర్పంచ్ బూరె బాబురావు చేతుల మీదగా ప్రభుత్వం అందజేసిన సబ్సిడీ వరి విత్తనాలను అన్నదాతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎస్. యశోద, గ్రామంలోని పలువురు పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## స్పందనలి పేరు మార్పు

విజయనగరం బ్యూరో, జూన్ 15, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి ప్రతీ సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమం పేరు మారింది. ఇకనుంచి ఈ కార్యక్రమాన్ని పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రసిల్ సిస్టమ్‌గా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

## హెూం మినిస్టర్ అనితకు
## స్వాగతం పలికిన ముస్లిం నాయకులు



పాయకరావుపేట, జూన్ 15, మేజర్‌న్యూస్: హెూం మినిస్టర్ గా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత పాయకరావుపేటకు విచ్చేసిన వంగలపూడి అనితకు పట్టణానికి చెందిన టిడిపి ముస్లిం నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా శనివారం అనిత నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో ముస్లిం నాయకులు ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనితకు హెూమ్ మినిస్టర్ పదవి ఇచ్చినందుకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.టిడిపి పార్టీ ముస్లిం యూత్ కన్వీనర్ భాష మాట్లాడుతూ వంగలపూడి అనితకు హెూమ్ మినిస్టర్ ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.అనితమ్మ ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గం పాటు రాష్ట్రంలో కూడా అనేక అభివృద్ధి పనులు జరుగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ రుహుల్ల షరీఫ్,మహమ్మద్ జాక్రుల్ల,మహమ్మద్ తాజుద్దీన్, డాక్టర్ ఖాదర్,జానీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన ఆర్చరీ పోటీలు



పరవాడ, జూన్ 15, మేజర్‌న్యూస్: జిల్లా అర్చరీ సంఘం ఆధ్వర్యంలో సంస్కృతి గ్లోబల్ స్కూల్ నందు జరిగిన జిల్లా స్థాయి ఆర్చరీ పోటీలు సంస్కృతి గ్లోబల్ స్కూల్ లో ఘనంగా ముగిసాయి.ఈ పోటీలను జిల్లా అర్చరీ అధ్యక్షులు పి.సూర్యనారాయణ రెడ్డి ప్రారంబించగా జిల్లా నలుమూలల నుండి సుమారు 60 మంది క్రీడాకారులు హాజరై పోటీలలో పాల్గొన్నారు. వీరిలో రికర్వ్, కాంపౌండ్, ఇండియన్ రౌండ్ విభాగాలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు ఈ నెల 22 నుండి 24 వరకు విజయవాడ లో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు అని పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి తెలిపారు.రాష్ట్ర స్థాయి లో పాల్గొను విశాఖ జిల్లా అమ్మాయిలు, అబ్బాయిల జట్టు వివరాలు అండర్- 10 ఎస్.వి.శరత్, పి.రాగూర్ , బి. విరాజ్, ఎల్. సాత్విక్, ఎన్.శశికాంత్ లు అండర్-13కె.నందిత, వి.ఆద్య, వి.కీర్తి వి.లలిత్ సాయి, ఎన్.తేజేశ్వర్ రావ్, కె.ఆశ్రీత్, ఎస్. తన్మాయ్, వి. యశస్వి అండర్-15,బి. మణీత్, నభ్య ప్రభాత్, ఎస్. రామ్ చైతన్య, బి. వైష్ణవి, కె. సాయి మనస్వి, పి. హర్షిత, పి.అరియనా ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు జిల్లా అర్చరీ సంఘ ఉప అధ్యక్షులు సత్యనారాయణ, సంస్కృతి గ్లోబల్ స్కూల్ సీఈఓ కె.నిశాంత్ లు ధృవీకరణ పత్రంలు అందించారు.

## డిగ్రీ ఆరవ సెమిస్టర్ ఫలితాలు విడుదల

శ్రీకాకుళం, జూన్ 15, మేజర్‌న్యూస్: ప్రభుత్వ మహిళా కళాశాల ( స్వయం ప్రతిపత్తి) శ్రీకాకుళం, నందు 15-06-2024 తేదీన 2023-24 విద్యా సంవత్సరంలో ఆరో సెమిస్టర్ ఫలితాలు విడుదల చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. సూర్యచంద్రరావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ శ్రీమతి టి. ఆదిలక్ష్మి మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యచంద్రరావు కళాశాల ఆరవ సెమిస్టర్ విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు 2021-2022 విద్యా సంవత్సరంలో 618 మంది విద్యార్థుల్లో నమోదు కాగా 413 మంది విద్యార్థులు డిగ్రీ పట్టా పొందుటకు 66. 8% అర్హత సాధించారని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు ఈ సందర్భంగా అధ్యాపకులను మరియు విద్యార్థినిలు ప్రిన్సిపాల్ గారి అభినందించారు

## 26న తపాలా అదాలత్

శ్రీకాకుళం, జూన్ 15, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం పోస్టల్ డివిజన్ పరిధిలో తపాలా వినియోగదారుల యొక్క వ్యక్తిగత ఫిర్యాదులు మరియు సమస్యలు పరిష్కరించి నిమిత్తం తేదీ 26.06.2024 (బుధవారం) ఉదయం 11 గంటలకు సూపరింటెంట్ వారి కార్యాలయం, రెల్ల వీధి, ఎస్ఎస్ఆర్ డిగ్రీ కాలేజ్ దగ్గర శ్రీకాకుళం 532 001 నందు సూపరింటెంట్ వారిచే తపాలా అదాలత్ నిర్వహించబడును తపాలా సేవలకు సంబంధించి ప్రత్యేక వ్యక్తిగత ఫిర్యాదులు ఈ అదాలత్ నందు చర్చించబడును శ్రీకాకుళం పోస్టల్ డివిజన్ ను పరిధిలోని తమ వినియోగదారులు తమ సమస్యలు ఫిర్యాదులు తేదీ 24 లోగా తపాలా అదాలత్ అనే శీర్షికతో. వి. హరిబాబు, సూపరింటెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్, శ్రీకాకుళం పోస్టల్ డివిజన్, శ్రీకాకుళం-5321001"అనే చిరునామాకు పంపించవలసిందిగా కోరడమైనది గడువు తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు ఫిర్యాదులు వ్యక్తిగతంగా కూడా తీసుకొని అదాలత్ కు హాజరు కావచ్చును.

### పార్వతీపురం నుండి రాజమండ్రికి

# మరో రెండు బస్సులు

### ఆర్టీసీ డిఎం ఈఎస్కే దుర్గ

**పార్వతిపురం, జూన్ 15, మేజర్‌న్యూస్:** ప్రయాణికుల సౌకర్యార్థం ప్రజా రవాణా వ్యవస్థ పార్వతీపురం నుండి రాజమండ్రి వెళ్ళుటకు అదనంగా రెండు సూపర్ లగ్జరీ బస్సులను రెగ్యులర్ సర్వీసుల కింద రాకపోకలు సాగించేందుకు అందుబాటులోకి తీసుకు వచ్చిందని డిపో ప్రబంధుకురాలు ఈ ఎస్ కె దుర్గ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం విడుదల చేసిన ఆ ప్రకటనలో ఇప్పటికే సుదూర ప్రాంతాలకు ఆర్టీసీ సేవలు అందజేస్తున్నామని వాటికి అదనంగా పార్వతీపురం నుండి రాజమండ్రి కి ఉదయం 8 గంటలకు సాయంత్రం నాలుగు గంటలకు రెండు సర్వీస్ లను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు ఆయా సర్వీసుల ప్రయాణాల కోసం ఆన్లైన్ బుకింగ్ సౌకర్యాన్ని కల్పించినట్లు పేర్కొన్నారు. ఇటీవల సుధీర ప్రాంతాలకు పెరిగిన రద్దీ దృష్ట్యా డిమాండ్ నేపథ్యంలో ఆర్టీసీ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు ఈ ప్రకటనలో స్పష్టం చేశారు. ప్రయాణికులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### హెచ్.సి కుటుంబానికి

# డెత్ రిలీఫ్ ఫండ్ అందజేత



**నరసన్నపేట, జూన్ 15, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం 2వ పట్టణ పోలీసు స్టేషన్ లో పనిచేయుచూ ఈ నెల 12 న ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార బందోబస్తు నిమిత్తం విజయవాడ వెళ్లి తిరుగు ప్రయాణంలో తేదీ: 13.06.2024 న ఉదయం 05.30 గంటలకు అకస్మాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించిన హెచ్. సి 1529 అబోతుల లక్ష్మా రెడ్డి కుటుంబ సభ్యులను పోలాకి మండలం పల్లిపేట గ్రామంలో పరామర్శించి శ్రీకాకుళం జిల్లా ఎస్పీ శ్రీమతి జి.ఆర్ .రాధిక, ఆదేశాల మేరకు అతని భార్య చంద్ర కలావతి కి శ్రీకాకుళం జిల్లా పోలీసు అసోసియేషన్ తరపున డెత్ రిలీఫ్ ఫండ్ నుండి తక్షణ సహాయంగా ఒక లక్ష రూపాయల చెక్ ని అందజేసిన జిల్లా అసోసియేషన్ అధ్యక్ష, కోశాధికార్లు రోణంకి కృష్ణంనాయుడు, కె .భుజంగరావు మరియు రాష్ట్ర అసోసియేషన్ సహాయ కార్యదర్శి కె.రాధాకృష్ణ, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎ .అరుణ కుమారి, కార్యవర్గ సభ్యురాలు మీనా కుమారి, పోలాకి ఎస్. ఐ సత్యనారాయణ, లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో

# మెగా రక్తదాన శిబిరం

### - రక్త కొరతలేని జిల్లాగా రూపుమాపాలి
### - వైద్యురాలు వి. సునీత



**శ్రీకాకుళం, జూన్ 15, మేజర్‌న్యూస్:** రక్త కొరతలేని శ్రీకాకుళంలో మనమంతా బాగమవ్వాలని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో జరిగిన మెగా రక్తదాన శిబిరంలో బ్లడ్ బ్యాంక్ వైద్యురాలు వి.సునీత శనివారం అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని గత రెండు రోజులుగా జరుపుకుంటున్నామని, ఈ సందర్భంగా రక్తదాతలను ప్రశంసించారు. రానున్న వార్షాఅకాలం దృష్ట్యా ప్రతీఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. యువత స్వచ్ఛందంగా ముందుకువచ్చి రక్తదానం చేయాలన్నారు. ఈ శిబిరంలో రిమ్స్ కళాశాల విద్యార్థులు సుమారు 50 మంది వరకు రక్తదానం చేయడం హర్షణీయమని, సర్వజనలో స్టాఫ్ నర్స్‌గా విధులునిర్వర్తిస్తూ రక్త సేవలో పాల్గొంటున్న గిరజాల మహాలక్ష్మికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఆమెనుస్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ వైద్యురాలు వి. సునీత, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రిమ్స్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### కళాశాల మైదానంలో

# విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు

### : సర్పంచ్ శంకర్



**నరసన్నపేట, జూన్ 15, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని గాంధీనగర్ మూడవ వీధి నుండి తాసిల్దార్ కార్యాలయం సందు పోస్ట్ ఆఫీస్ కి వెళ్లే మార్గంలో రెండు విద్యుత్ స్తంభాలు, కళాశాల మైదాన ప్రాంతంలో పది విద్యుత్ స్తంభాలను గ్రామపంచాయతీ నిధులతో ఏర్పాటు చేసి ఎల్ఈడి వీధి దీపాలను స్థానిక ప్రజల కోరిక మేరకు ఏర్పాటు చేయించిన నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్. ఈ సందర్భంగాసర్పంచ్ మాట్లాడుతూ కళాశాల మైదాన ప్రాంతంలో చీకటి ఏర్పడడంతో క్రీడాకారులకు, సాయంత్రం నడకదారులకు ఇబ్బంది కలుగుతున్న దృశ్య కళాశాల మైదానంలో వెలుగులు విరజిమ్మేందుకు వీధి దీపాలను ఏర్పాటు చేసినట్లు, స్థానిక గాంధీ నగర్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ఉన్న ప్రాంతంలో చీకటి ఏర్పడడం వల్ల స్థానికుల విజ్ఞప్తి మేరకు విద్యుత్ స్తంభాలు వీధి దీపాలు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మార్నింగ్ వాకర్స్ మరియు పట్టణ పెద్దలు పాల్గొన్నారు.

# ఇసుక ర్యాంపు ఏర్పాటుకు స్థల పరిశీలన

**నరసన్నపేట, జూన్ 15, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం మడపాం గ్రామ వంశధార పరివాహక ప్రాంతంలో ప్రాంతంలో ఇసుక ర్యాంపును ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో రంగయ్య. కొత్త ర్యాంపు ఏర్పాటు చేసేందుకు నదీ పరివాహక ప్రాంతాన్ని పరిశీలించి అనువైన స్థలాన్ని ఎంపిక చేస్తామని తెలియజేశారు. ఇసుక నిల్వకు అవసరమైన ప్రాంతాన్ని గుర్తింపు, రహదారి మార్గం ఏర్పాటు వంటి విషయాలు పరిగణలకు తీసుకొని ఇసుక నిల్వ కేంద్రాన్నిఎంపిక చేస్తామని అన్నారు. ఆయనతోపాటు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# విద్యారంగంనకు ఇక మహర్దశ

### -మొదటి సంతకం మెగా డీఎస్సీ తో ప్రారంభం
### -పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల



**పార్వతీపురం, జూన్ 15, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి తరపున కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ఇటీవల ఎన్నికల్లో ఎంపికైన ఎమ్మెల్యేలు గురతర బాధ్యతను గుర్తించి కర్తవ్యం కార్యకలాపాలలో తల మొలకలవుతున్నారు. అందులో భాగంగా పార్వతీపురం నియోజకవర్గం నుండి కొత్తగా ఎంపికైన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తన అధికారిక కార్యక్రమాల్లో భాగంగా మొదటిగా విద్యార్థినీ విద్యార్థులకు స్టడీ కిట్ అందించడంతో ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు మొదటి సంతకం మెగా డీఎస్సీ ఫైల్ పే పెట్టగా పార్వతీపురం ఎమ్మెల్యే విద్యారంగ కార్యక్రమంతో తన కర్తవ్యాన్ని మొదటి అడుగు వేశారు. శనివారం ఉదయం పార్వతీపురం మండలం బందనొప్పి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఈ ఏడాది విద్యా సంవత్సరం గాను అందించాల్సిన స్టడీ కిట్ను జిల్లా విద్యాశాఖ అధికారి పగడాలమ్మ , మండల విద్యాశాఖ అధికారి సామల సింహాచలంల సమక్షంలో అందజేశారు. అధ్యంతం స్టడీ కిట్టును పరిశీలించి చిరు మందాసాన్ని ప్రదర్శిస్తూ గత పాలకులకు చంద్రబాబు నాయుడు పెద్దరికానికి తేడా చూడండి అంటూ కిట్టు పై జగన్మోహన్ రెడ్డి ఫోటో ఉండటాన్ని చూపించి గత పాలన మొదటి రోజున ప్రజా దర్బార్ ను కూలచేసిన అంశాన్ని గుర్తు చేసుకుంటూ విచారం వ్యక్తం చేశారు. తమ నేత చంద్రబాబు నాయుడు అలా కాదని రాష్ట్ర అభివృద్ధి కోసం ఏ పరిస్థితినైనా తలదించి స్వీకరించడానికి సిద్ధమవుతారని అదే ఆయన విజ్ఞతకు నిదర్శనం అన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు పాలనతో విద్యారంగానికి మహర్దశ గానున్నదని మొదటి సంతకంగా మెగా డీఎస్సీ పై పెట్టి విద్యారంగం పట్ల ఆయనకున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని గుర్తు చేశారు. ఇక మీదట విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఎటువంటి మానసిక ఇతరత్రా ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ పరంగా అందించాల్సిన అన్ని వసతులు సౌకర్యాలు సకాలంలో అందజేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని భరోసా పలికారు. గత పాలకుల పుణ్యమా అని వ్యవస్థలు 20 ఏళ్లు వెనక్కి వెళ్ళాయని వాటిని గాడిలో పెట్టడంతో పాటు రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదాలను నడపడానికి అంతా కలిసిమెలిసి చిత్తశుద్ధితో కూటమి పార్టీలు సమన్వయంతో ముందుకు వెళ్తాయని అన్నారు. విద్యార్థులకు స్కూల్ బ్యాగులు యూనిఫాం పుస్తకాలు అందజేశారు . కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాసరావు ఉపాధ్యాయులు తెలుగుదేశం పార్టీ నాయకులు బోను చంద్రమౌళి, గురజాన చంద్రమౌళి, గొట్టాప్ వెంకట్ నాయుడు బార్నాల సీతారాం బుడతి శ్రీరామ్ కోట శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతో చరిత్ర తిరగరాశాం

### -కురుపాం కోటలో తెదేపా జెండా ఎగురవేశాం
### -రాష్ట్ర టిడిపి కార్యదర్శి వైరి చర్ల వీరేష్ దేవ్



**పార్వతీపురం, జూన్ 15, మేజర్‌న్యూస్:** ప్రజల తీర్పు స్పష్టం 30 ఏళ్ల కురుపాం చరిత్రను తిరగరాసి నియోజకవర్గ ప్రజలు కూటమి పార్టీ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, నియోజకవర్గం నాయకులపై మరింత బాధ్యతను పెట్టారని ఆయా వర్గాల ఆకాంక్షలు ఆశలు నెరవేర్చడానికి అంతా సమిష్టి కృషితో సమన్వయంతో పనిచేసి ముందుకు వెళ్తామని కురుపాం విజయం పట్ల నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల తరఫున నాయకత్వం నుండి అందరికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నామని అన్నారు. శనివారం కురుపాం కోటలో పార్టీ విజయోత్సవ అభినందన సభ జరిగింది. ముందుగా సభలో ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మాట్లాడుతూ తన గెలుపునకు అహర్నిశలు కష్టపడి పనిచేసే ముందుండి నడిపిన నాయకులందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని ముఖ్యంగా శత్రుచర్ల విజయరామరాజు, వీరేష్ దేవ్, దత్తి లక్ష్మణరావు, డొంకాడ రామకృష్ణ , గులుపల్లి సుదర్శన్ రావు, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులకు ఇతర ప్రజాప్రతినిధులకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తనకి అవకాశాన్ని కల్పించిన నియోజకవర్గ ప్రజలకు సదా రుణపడి ఉంటానని అన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేసే ప్రజల మన్ననలు పొందేందుకు సాయి శక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వీరసిదే మాట్లాడుతూ తలనతో పాటు ఇతర నాయకులు నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించి కూటమి పార్టీ జెండా కోటలో ఎగరవేసేందుకు చరిత్ర సృష్టించేందుకు ముందుండి నడిపించాలని అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అలాగే చంద్రబాబు నాయుడు నారా లోకేష్ ఇతర పార్టీ పెద్దల సలహాలు సూచనలు ఎప్పటికప్పుడు తీసుకుంటూ నియోజకవర్గంలో దిశా నిర్దేశం చేయడం జరిగిందని ఈ క్రమంలో జనసేన బీజేపీ పార్టీల నుండి సంపూర్ణ మద్దతు నాయకత్వం తెలిపి అభ్యర్థి గెలుపుకు బాటలు వేశారని సమన్వయంతో ముందుకు పోవడం ద్వారా విజయం సాధించామని అందుకు కారణమని ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఇతర నాయకులు మాట్లాడుతూ ప్రజలు పెట్టిన బాధ్యతను ఎల్లవేళలా గమనంలోకి ఉంచుతూ వారి సమస్యలు పరిష్కారానికి నియోజకవర్గ అభివృద్ధికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున నియోజకవర్గ క్యాడర్ పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# కబ్జాకు గురైన చెరువులును కాపాడాల్సిన బాధ్యత ఉండాలి

### చెరువులు పరిరక్షణ ఐక్యవేదిక




**బొబ్బిలి, జూన్ 15, మేజర్‌న్యూస్:** బొబ్బిలి పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో కబ్జాకు గురైన చెరువులు పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెరువులు పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులు కోట అప్పన్న తెలిపారు.ఈ మేరకు చెరువులు పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం స్థానిక సిపిఎం పార్టీ ఆఫీసులో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం పార్టీ మరియు సిపిఐ ప్రజా సంఘాలు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వ్యక్తులు మాట్లాడుతూ బొబ్బిలి పట్టణంలో ఇప్పటికే పలు ప్రభుత్వ చెరువులు ప్రభుత్వ స్థలాలు ఆక్రమాలు గురయ్యాయని ఇందులో ప్రధానంగా ఇంద్రమ్మ కాలనీ కోటి చెరువు బైర సాగరం పక్షుల బంధ మిలటరీ కాలనీ పక్కన చెరువు జూట్ మిల్ పక్కన ఉన్న చెరువు ఆక్రమణలపై ఇప్పటికే పలుమార్లు సంబంధిత ఆర్డీవో మరియు మున్సిపల్ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసిన ఆక్రమనాలు ఆగలేదని సంబంధిత అధికారుల పైన ప్రజా ప్రయోజనాల వాజ్యం కింద కోర్టులో న్యాయ పోరాటానికి సిద్ధమైనట్లు పరిరక్షణ ఐక్యవేదిక నాయకులు తెలిపారు అలాగే అధికారులు అధికార పార్టీ నాయకులకు లొంగిపోకుండా రాజ్యాంగబద్ధంగా పనిచేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ పి శంకర్రావు సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న రైతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి లక్ష్మి నాయుడు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ గోపాలం ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డి సురేష్ పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తా

### - దాతల సహకారంతో మౌలిక వసతులు కల్పిస్తాం -నిరుద్యో అభ్యర్థులకు అండగా నిలుస్తాం
### -శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ -మౌలిక సౌకర్యాలు కల్పనకు విరాళాలు ప్రకటించిన దాతలు



**శ్రీకాకుళం, జూన్ 15, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా కేంద్ర గ్రంథాలయ అభివృద్ధికి తాను అన్ని విధాలా కృషి చేస్తానని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రంథాలయంలో కనీస మౌలిక సదుపాయాలు కూడా నోచుకోలేదని తెలిపారు. మున్సిపాలిటీ నుంచి రావాల్సిన గ్రంథాలయ పన్నులు కూడా సకాలంలో అందక గ్రంథాలయ సిబ్బందికి కూడా జీతాలు అందడం లేదని చెప్పారు. పంచాయతీ నిధులను గల్లంతు చేయడం వల్ల కూడా నేడు గ్రంథాలయాలకు ఈ దుస్థితి ఏర్పడిందని చెప్పారు. నిరుద్యోగ అభ్యర్థులు తమ సమస్యలను ఎమ్మెల్యే శంకర్ దృష్టికి తెచ్చారు. దీనికి ఆయన స్పందిస్తూ గ్రంథాలయంలో ఫ్యాన్లు, మరుగుదొడ్లు, కంప్యూటర్లను సైతం రెండు రోజుల్లో బాగు చేయించి అందుబాటులోకి తెస్తానని హామీ ఇచ్చారు. అలాగే జిల్లాకు చెందిన దాతలు ముందుకు వచ్చి గ్రంథాలయంలో మౌలిక సదుపాయాల కల్పనకు సహకరిస్తే వారిని ప్రత్యేకంగా అభినందించుకుంటామని తెలిపారు. దాతలు సహకరించి నిరుద్యోగులకు అండగా నిలిస్తే వారు భవిష్యత్తు బంగారుమయం అవుతుందని చెప్పారు. గ్రంథాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. ఎమ్మెల్యే శంకర్ పిలుపుకు స్పందిస్తూ మాజీ కౌన్సిలర్ కెల్లా కొండలరావు పదివేల రూపాయలు, శ్రీ శయన సంఘం జిల్లా అధ్యక్షులు మండల మన్మధరావు పదివేల రూపాయలు, వేట పద్మ 5000 రూపాయలు విరాళంగా ప్రకటించారు. గ్రంథాలయంలో మేడపై రూము తమకు కేటాయించాలని అభ్యర్థులు కోరగా వారికి అందజేయాలని గ్రంథాల అధికారికి సూచించారు. అలాగే కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సహకారంతో అభ్యర్థులకు అవసరమైన అన్ని పోటీ పరీక్షల పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్, నాగేంద్ర యాదవ్, తోనంగి వెంకన్న, మైలపల్లి నరసింహమూర్తి, బోర బీన, బుర్రి మధు, దుంగ శ్రీధర్, కవ్వాడి సుశీల పాండ్రంకి శంకర్, సిరిపురపు హరి, రాయిపల్లి అర్జున్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా గ్రంథాలే సిబ్బంది, నిరుద్యోగ అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం కిషన్ డబ్బులు విడుదల తేదీ ఖరారు



**నరసన్నపేట, జూన్ 15, మేజర్‌న్యూస్:** రైతులకు పంట పెట్టుబడి సాయం కింద కేంద్ర ప్రభుత్వం ఏడాదికి రూ.6వేలు ఇస్తున్న విషయం తెలిసిందే. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కాగానే వెంటనే పీఎం కిసాన్ డబ్బులు పడతాయని చెప్పారు.ఈ మేరకు పీఎం కిసాన్ 17వ విడుత డబ్బులు ఎప్పుడు ఖాతాల్లో పడతాయా అని రైతులు ఎదురు చూస్తున్నారు. వారికి కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఈ నెల 18వ తేదీన రూ.2వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ అవుతాయని అధికారులు వెల్లడించారు. కాగా.. ఉత్తర్ ప్రదేశ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల 18న పర్యటించనున్నారు. పర్యటన సందర్భంగా ఈ డబ్బులను మోదీ విడుదల చేయనున్నారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈ విషయాలను వెల్లడించారు. రైతులకు పెట్టుబడి సాయం అందించే ఉద్దేశంతో కేంద్రం పీఎం కిసాన్ పథకం తీసుకొచ్చిందని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ చెప్పారు. మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కారు వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఆయన చెప్పారు. పదేళ్లలో వ్యవసాయ రంగం బలోపేతానికి మోదీ అనేక నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. ఇక ఇప్పుడు కూడా ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత తొలి సంతకం పీఎం కిసాన్ నిధులపైనే పెట్టడం ఇందుకు నిదర్శనం అని శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. కాగా.. ఈ పథకం ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు రూ.3.04 లక్షల కోట్లును అర్హులైన వారికి అందించామని ఆయన వెల్లడించారు.ప్రధాని నరేంద్ర మోదీ పీఎం కిసాన్ పథకాన్ని 2018 నుంచి ఈ పథకం అమలుచేస్తున్నారు. దీనికింద అర్హులైన రైతులకు మూడు విడతల్లో రూ.2వేలు చొప్పున ఏటా రూ.6 వేలు పెట్టుబడి సాయంగా ఇస్తున్నారు. ఈ పథకంతో 9.3 కోట్ల మంది రైతులు లబ్ధి పొందుతున్నారు.

# ఎమ్మెల్యే బోనెలను సన్మానించిన జొన్నాడ శ్రీదేవి



**పార్వతీపురం, జూన్ 15, మేజర్‌న్యూస్:** కొత్తగా ఎంపికైన పార్వతిపురం నియోజకవర్గ ఎమ్మెల్యే బోనెల విజయచంద్రకు నియోజకవర్గ నలుమూలల నుండి అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు అభినందిస్తూ సన్మాన కార్యక్రమాలు జోరందుకున్నాయి. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి హాజరై నియోజకవర్గానికి వచ్చిన ఎమ్మెల్యే విజయ్ చంద్రకు అన్ని శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుత్సాన్ని అందజేస్తూ గౌరవించారు. అలాగే పార్టీ నుండి వివిధ స్థాయిలో ఉన్న క్యాడర్ అభినందిస్తూ సత్కరించడం కనిపించింది. అందులో భాగంగా మాజీ లెదర్ బోర్డ్ రాష్ట్ర డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ నాయకురాలు జొన్నాడ శ్రీదేవి ఎమ్మెల్యేను ప్రత్యేకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి అభినందించారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ఎన్నికల్లో అన్ని విధాల సహాయ సహకారాలు అందించి తన గెలుపునకు చిత్తశుద్ధితో పనిచేసినందుకు ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే క్రమంలో పార్టీలో మొదటి నుండి ఉన్న నాయక గణాన్ని ఎన్నికలవేళ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన ఆయన పట్ల ఉన్న నమ్మకం విశ్వాసంతో తెలుగుదేశం పార్టీలోకి కొత్తగా చేరిన వారిని సమన్వయపరచుకుంటూ కొత్త పాత కలయికల మేళవింపుకు ప్రాధాన్యత ఇస్తూ పట్టణంలో పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు ఎమ్మెల్యేగా బోనాల విజయ్ చంద్ర తన వంతు కృషి చేస్తే భవిష్యత్తు తరాలలో పార్టీకి ఎటువంటి ఇబ్బంది ఉండకపోవడంతో పాటు జోష్ నింపుకుంటుందని అక్కడ ఉన్న సీనియర్ నాయకులు కొంతమంది చర్చించుకోవడం కొసమెరుపు.

# తల్లితండ్రులే మొదటి దైవాలు

### - వారి ఋణం తీర్చుకోవటం మన నైతిక బాధ్యత
### - జిల్ ఫౌండేషన్ సత్య సాయి



**శ్రీకాకుళం, జూన్ 15, మేజర్‌న్యూస్:** తల్లితండ్రులే మన మొదటి దైవాలని, వారి ఋణం తీర్చుకోవటం మన నైతిక బాధ్యతని జిల్ ఫౌండేషన్ సత్య సాయి శనివారం అన్నారు. స్థానిక గొంటి వీధిలో గల పట్టణ పేదల నిర్మూలన బసలో తలదాచుకుంటున్న నిస్సహాయులకు జాడ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అన్నదాన వితరణచేపట్టారు. జిల్ ఫౌండర్ సత్యసాయి మాట్లాడుతూ జిల్ ఫౌండేషన్ జాడ సాయి తల్లి జాడ శ్రీదేవి జన్మదినం సందర్భంగా కార్యక్రమం నిర్వహించటం జరిగిందని, పలు ముఖ్యకూడలిలో ఉండే అభాగ్యులకు ఆహారమందించటం ఆనందంగా ఉందన్నారు. లైన్స్ క్లబ్ హర్షవల్లి ప్రధాన కార్యదర్శి మనిశర్మ మాట్లాడుతూ జాడసాయి, తల్లితండ్రుల అడుగుజాడల్లో నడుస్తూ ప్రతి నిత్యం ఏదో ఒక సేవలో నిమగ్నమవుతాడని, జాడ శ్రీదేవి గారు మన మధ్యలేకపోయినా, సాయి చేస్తున్న సేవలు రూపంలో మనమధ్యే ఉన్నారన్నారు. సాయిని చూసి గర్వపడుతున్నానని తండ్రి చంద్రశేఖర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్ ఫౌండర్ సత్యసాయి, లైన్స్ క్లబ్ హర్షవల్లి ప్రధాన కార్యదర్శి మణిశర్మ, మదర్స్ లవ్ ఫౌండర్ సుప్రజ, సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు నవీన్, గిరజాల మహాలక్ష్మి, పొడుగు చరణ్, మథర్స్ హెల్పింగ్ సొసైటీ డా. పైడి ప్రదీప్, నంది ఉమా శంకర్, జాడ సాయి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### 18 నుండి 22 వరకు

# మధ్యవర్తిత్వంపై మధ్యవర్తిత్వ శిక్షణ



**శ్రీకాకుళం, జూన్ 15, మేజర్‌న్యూస్:** జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశం మేరకు శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షులు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ జునైద్ అహ్మద్ మౌలానా సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వం, సంధి ప్రాజెక్ట్ కమిటీ 18-06-2024 నుండి 22-06- వరకు మధ్యవర్తిత్వ భావన, సాంకేతికతలపై 40 గంటల మధ్యవర్తిత్వ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రతిపాదించింది. శ్రీకాకుళం జిల్లా న్యాయవాది మధ్యవర్తుల కోసం 2024 కాన్ఫరెన్స్ హాల్, డిస్ట్రిక్ట్ కోర్ట్ కాంప్లెక్స్, శ్రీకాకుళం. కావున కోటబొమ్మాళి, నరసన్నపేట, పాలకొండ, పలాస, పాతపట్నం, రాజాం, సోంపేట మండల లీగల్ సర్వీసెస్ కమిటీల చైర్మన్లు అడ్వకేట్ మధ్యవర్తులను బేరీజు వేసుకుని, ప్రారంభ సెషన్‌తో సహా ఈ శిక్షణా కార్యక్రమంలో న్యాయవాద మధ్యవర్తులు సక్రమంగా, సత్వరమే పాల్గొనేలా చూడాలని ఇందుమూలంగా సూచించడం జరిగింది. 18-06-2024న ఉద యం 9.00 నుండి 9.30 వరకు శిక్షణ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ ఆర్ సన్యాసినాయుడు పాల్గొన్నారు

# పాఠ్యపుస్తకాల పంపిణీ పరిశీలించిన డీఈవో

### ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ ఉచిత పాఠ్యపుస్తకాలు



**నరసన్నపేట, జూన్ 15, మేజర్‌న్యూస్:** నరసన్నపేట బోర్డు ఉన్నత పాఠశాలలో పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు అందించిన పార్టీ పుస్తకాల పంపిణీ పూర్తిస్థాయిలో నిర్వహిస్తామని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న అందరి విద్యార్థులకు ఉచితంగా అందించేందుకు శ్రీకాకుళం జిల్లాకు ఎనిమిది లక్షల వరకు పాఠ్యపుస్తకంలో అవసరమని, ప్రస్తుతం ఆరు లక్షల పుస్తకాలు సరఫరా జరిగిందని, సంపూర్ణంగా పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని డిఇఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమడల విద్యాశాఖ అధికారులు బోర్డు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### ఎమ్మెల్యే బేబినాయనకు వినతిపత్రం అందజేసిన ఎపిటిఎఫ్ నాయకులు



**బొబ్బిలి, జూన్ 15, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయులు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరుతూ ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) కు ఎపిటిఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు కోటలో శనివారం ఎమ్మెల్యే బేబినాయన ను కలిసి ఉపాధ్యాయులు సమస్యలను తెలియజేశారు. ముఖ్యంగా 117 జీఓ ను రద్దు చేయాలని కోరారు. విద్యార్థుల పై సిబిఎస్ ను బలవంతంగా రుద్దడం జరిగిందని వాటి తొలగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ నాయకులు బంకురు జోగినాయుడు, జె సి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రజల ప్రభుత్వం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ



**రామభద్రపురం, జూన్ 15, మేజర్‌న్యూస్:** చంద్రబాబు సారధ్యంలో రాష్ట్రంలో ప్రజల ప్రభుత్వం ఏర్పడిందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వ కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజల ఆస్త లను కబ్జా చేయాలని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భూ యాజమాన్యం చట్టాన్ని తీసుకువచ్చారని ఆ చట్టాన్ని రద్దు చేసిన ఘనత ముఖ్యమంత్ర చంద్రబాబు నాయుడుకు దక్కిందని ఆయన అన్నారు ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన వెంటనే ఐదు సంతకాలు చేశారని ఈ కార్యక్రమంలో ఒకటి మెగా డీఎస్సీ సంతకం రెండవది ల్యాండ్ టైటిలింగ్ రద్దు పై సంతకం మూడు మూడవ సంతకం పెన్షన్ 4వ పెంచుతూ సంతకం పెట్టినారు నాలుగవ సంతకం అన్నా క్యాంటీన్ పునర్దన్ పై సంతకం ఐదవ సంతకం స్కేల్ శాన్సర్ సంతకం చేసి చరిత్ర తిరగ రాశారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తారాపురం సర్పంచ్ ప్రతినిధి బెవర సీతారాం తెలుగుదేశం సీనియర్ నాయకులు కనిమేరక వెంకట్ నాయుడు నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## టి అర్జాపురంలో పిడుగు పడి రైతు మృతి

**రావికమతం, జూన్ 15, మెజర్‌న్యూస్ :** పిడుగు పడి రైతు దుర్మరణం పాలైన దుర్ఘటన మండలంలో అర్జాపురం గ్రామంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రాజన పెంటయ్య 50 తన దిన చర్యలో భాగంగా పాడి పశువులను మేతకు కు తీసుకెళ్లారు సాయంత్రం ఒకసారి గా వాతావరణం మారిపోయి ఈదురు గాలులు ఉరుములతో కూడిన వడగళ్ళ వర్షం ప్రారంభమైంది. పశువులను ఇంటికి మళ్ళించే ప్రయత్నంలో ఉన్న రైతు పెంటయ్యకు సమీపంలో పిడుగు పడటంతో మృతి చెందారు. సమీపంలో ఉన్న రైతులు చూసి పెంటయ్య బంధువులకు సమాచారం అందజేశారు. పెంటయ్య అర్జాపురం సర్పంచ్ మడగల పాల్గొనకు స్వయానా బావ.

## స్టూడెంట్ కిట్లు పంపిణీ



**నెల్లిమర్ల, జూన్ 15, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు శత శాతం స్టూడెంట్ కిట్లు పంపిణీ చేయడం జరిగిందని ఎం ఈ ఓ లు యు ఎస్ ఎన్ మూర్తి, ఈపు విజయ్ కుమార్ తెలియజేశారు. శనివారం స్థానిక అంబేద్కర్ గురుకులం పాఠశాలల స్టూడెంట్ కిట్ స్టాక్ పాయింట్ లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టూడెంట్ కిట్‌లు. పూర్తి స్థాయిలో పంపిణీ చేసినట్లు తెలిపారు. మండలంలో 73పాఠశాలల్లో 19ఉన్నత పాఠశాలలు, 4యు పి, 50ప్రైమరీ పాఠశాలలకు శత శాతం స్టూడెంట్ కిట్లు పంపిణీ చేశామన్నారు. డిఈఓ ఎప్పటికప్పుడు కిట్లు పంపిణీ విషయంలో ముందస్తు ప్రణాళికలు వేసి ప్రోత్సహించారని అన్నారు.

## ఎమ్మెల్యే ని అభినందించిన హెచ్ యంలు



**కొత్తూరు, జూన్ 15, మేజర్‌న్యూస్:** పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుని ప్రభుత్వ మరియుజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖధికార్లు కలసి అభినందించారు. నియోజకవర్గంలో పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు లాంచనం గా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కొత్తూరు ఉన్నత పాఠశాల హెచ్ యం వై గోవిందరావు, మెట్టూరు హెచ్ యండి యల్ నరసింహం సర్పంచ్ కోయిలాపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా
## అమలు చేయాలి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



పాతపట్నం, జూన్ 15, మేజర్‌న్యూస్: పాతపట్నం మండలం పెద్దసీది గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనూ తప్పనిసరిగా మెనూ పాటించాలన్న ఎమ్మెల్యే పాతపట్నం నియోజకవర్గంలోని ప్రతీ పాఠశాలలోనూ మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు చేయాలని పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు అన్నారు. పెద్దసీది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ప్రతీ పాఠశాలలోనూ విధిగా మెనూ పాటించాలని ప్రధానోపాధ్యాయులను, విద్యాశాఖాధికారులను ఆదేశించారు.

## విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆందోళన



**అరకులోయ, జూన్ 15, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలోని పిరిబంధ పివిటిజి మోడల్ కాలనీలో వెంటనే విద్యుత్ సౌకర్యం కల్పించాలని సుంకరమెట్ట పంచాయతీ సర్పంచ్ గెమ్మెలి.చినబాబు డిమాండ్ చేశారు. పిరిబంధ పీవీటిజి మోడల్ కాలనీలో తక్షణమే కరెంట్ సదుపాయం ఏర్పాటు చేయాలని కోరుతూ ఆదిమ జాతి గిరిజనులు శనివారం ఆందోళన చేపట్టారు. పాలకులు, అధికారుల నిర్లక్ష్య వైఖరికి ఆందోళన కారులు నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సుంకరమెట్ట పంచాయతీ సర్పంచ్ గెమ్మెలి.చినబాబు మాట్లాడుతూ109 పి వి టి జి కుటుంబాలు నివాసముండే పిరిబంధ మోడల్ కాలనీలో గత ప్రభుత్వం విద్యుత్ సౌకర్యం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకసార్లు పాలకులు, అధికారులకు కరెంట్ సదుపాయం కల్పించాలని కోరుతూ మొరపెట్టుకున్నప్పటికీ ఎటువంటి ప్రయోజనం చేకూరలేదని ఆయన వాపోయారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నివాస గృహాలు లేక నానా అవస్థలు పడుతున్న ఆదిమ జాతి గిరిజనులకు గృహాలు మంజూరైనట్టు సర్పంచ్ చినబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకరమెట్ట, పిరిబంధ, గేటువలస తదితర గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలు పంపిణీ



**పాతపట్నం, జూన్ 15, మేజర్‌న్యూస్:** పాతపట్నం మండలం సీది గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా సిధి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యా శాఖాధికారి 1 బి శ్రీధర్, మండల విద్యా శాఖాధికారి-2 తిరుమల రావు చేతులమీదుగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మామిడి గోవింద రావు వారు మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఈ పాఠ్య పుస్తకాలు మండలంలోని ప్రభుత్వపాఠశాలు అన్నింటి అందజేస్తున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో ఎంఈఓలు, కె. రాంబాబు, ప్రధానోపా ధ్యాయులు రామ మూర్తి, కుమార్ స్వామి, బి సింహాచలం,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. టీడీపి నాయకులు పైలా బాబి, ఎస్ సతీష్ హిరమండలం జెడ్పీటీసీ పొగిరి బుచ్చి బాబు, ఎం పి పి ప్రతినిధి తులుగు తిరుపతిరావు, మండల బీజేపీ అధ్యక్షుడు సలాన శరత్ కుమార్, బండి రవి వర్మ, సలాన చిరంజీవి, శ్రీనివాసరావు, శివ్వల తేజేశ్వరావు,ఎం గాంధీ,సలాన మోహనరావు,టీడీపి నాయకులు కలమట భుజంగరావు, ప్రశాంత్ కుమార్ పాడి, పాతపట్నం సర్పంచ్ ప్రతినిధి సిర్ల జోగారావు, సిర్ల ప్రభాకర్రావు, ఎంపీటీసీ కొండాల ఏరకయ్య, ఆర్. వాసు,బి సింహాచాలం, శ్రీధర్, చంద్ర మౌళీ, శాసనపురి వెంకట రమణ, ఇప్పిలి ధనుంజయ, 5 మండలాల టిడిపి అధ్యక్షులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేర్లు మార్పు పింఛనర్లకు మూడు నెలల బకాయిలతో జూలైలో 7 వేలు ఫించను అందజేత

**వంగర, జూన్ 15, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వం పెట్టిన పథకాల పేర్లను ప్రస్తుతం కొత్తగా అధికారంలోకి వచ్చిన తెలుగు దేశం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పింఛన్లు అందిం చేందుకు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్సార్ భరోసా కార్యక్రమానికి ఎన్టీఆర్ భరో సాగా మార్చారు. తాజాగా మరో కీలక నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది. గత ప్రభుత్వం ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించేందుకు స్పందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ప్రతి సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్లు ప్రజల నుంచి ఫిర్యాదును స్వీకరించేలా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది గత ప్రభుత్వం.ఈస్పందన కార్య క్రమానికి,అయితే స్పందన కార్యక్రమంలో పూర్తి స్థాయి మార్పులు తేవాలని కొత్తగా ఏర్పాటయిన చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించిందని సమాచారం. స్పందన పేరు తొలగించి, దీనిని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థగా మారుస్తూ ఉత్తర్వులు జారీచేసింది. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు పేర్లను నూతనంగా ఏర్పాటయిన ప్రభుత్వం మార్చివేసింది. పింఛన్‌లకు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్సార్ భరోసా పేరును ఎన్టీఆర్ భరోసాగా మార్చారు. తాజాగా మరో కీలక నిర్ణయం ఏపీ ప్రభుత్వం తీసుకుంది. గత ప్రభుత్వం ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీక రించేందుకు స్పందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం కలెక్టర్లు ప్రజల నుంచి ఫిర్యాదును స్వీకరించేలా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది గత ప్రభుత్వం. స్పందన కార్యక్రమానికి... అయితే స్పందన కార్యక్రమంలో పూర్తి స్థాయి మార్పులు తేవాలని కొత్తగా ఏర్పాటయిన చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించింది. స్పందన పేరు తొలగించింది. దీనిని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థగా మారుస్తూ నిర్ణయం తీసుకుంది. ఇకపై స్పందన స్థానంలో పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రస్సల్ సిస్టమ్ పేరుతో కలెక్టర్లు ఫిర్యాదులు స్వీకరిస్తారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కలెక్టర్లు ప్రజల నుంచి ఫిర్యాదుల స్వీకరించి అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. పింఛను లు పెంచిన అవ్వా తాతలకు విడో, ఒంటరి మహిళలకు రూ.4 వేలు, మూడు నెలల బకాయితో సహా ఒక్కొక్కరికి రూ.7 వెలు జూలై నెల నుండి పంపిణీ చేయనున్నారు. అదేవిధంగా దివ్యాంగుల రూ.6వేలుకు పెంచారు. ఈ మేరకు సంబంధిత అధికార్లు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే దివ్యాంగులకు జులై నెల నుండి ఒక్కొక్కరికి రూ.6 వేల రూపాయలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసు కొన్నారు.వీరికి కూడా ఏప్రియల్ నెల నుండి జూలై నెలవరకూ వెయ్యి రూపాయలు వంతున పెంచితే ఒక్కొక్క దివ్యాం గులకు రూ.9 వేల రూపాయలు వంతున,లేనిచో రూ.6 వేల వంతునే పంపిణీ చేయనున్నారు. దాన్ని రాష్ట్ర విభజన తరువాత రూ.2 వేలకు పెంచారు.

గత ఎన్నికల్లో భాగంగా టీడీపీతో పాటు వైసీపీ అధికారంలోకి వస్తేరూ.3వేలు పింఛన్ ఇస్తామన్నారు. టీడీపీ హయాంలోనే మేలు జరిగిందని దివ్యాంగులు తదితరులు హర్షం చేశారు. అంతే కాకుండా తీవ్ర అనారోగ్యంతో బాధప డుతున్న వారికిస్తున్న పెన్షన్ నిరూ.5 వేల నుంచి 15 వేలకు,కిడ్నీ బాధితులకు రూ.5 వేల నుండి 10 వేలకు పెంచినట్లు తెలిసింది. విజయనగరం జిల్లాలో అన్ని రకాల పింఛను లు 2 లక్షల 82 వేల 748 మంది ప్రతినెల పింఛను అందుకుంటున్నారు. వీరిలో వృద్ధులు 1,47, 874 మందికాగా దివ్యాంగులు 37, 840 మంది, ఇతరులు 97వేల మంది ఉన్నారు. వీరందరికీ పెంచిన పింఛనుబకాయిలతో సహా జూలై నేలలో అందించనున్నారు.ఈ మేరకు సంబంధిత అధికారులు చక, చకాఏర్పాట్లు చేస్తున్నారు.

## సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



**అరకులోయ, జూన్ 15, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గిరిజనులు శనివారం పాలాభిషేకం చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గ కేంద్రం అరకులోయలో పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి. దాసుబాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శెట్టి.బాబురావు నేతృత్వంలో ఆ పార్టీ శ్రేణులు, గిరిజనులు, అభిమానులంతా కలిసి పాలాభిషేకం కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. నూతనంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలో మొదటి విడతగా ఐదు హామీలను నెరవేరుస్తూ పంచ సంతకాలు చేయడంపై తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. అరకులోయ ఎస్టీ రిజర్వుడు అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి సివేరి. దొన్నుదొర ఆదేశాల మేరకు పాలాభిషేకం కార్యక్రమాన్ని వేడుకగా చేపట్టి దిగ్విజయంగా ముగించారు. ఈ సందర్భంగా పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు, స్థానిక తెలుగుదేశం పార్టీ మండలశాఖ అధ్యక్షుడు శెట్టి. బాబూరవు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలనలో మార్పు మొదలయ్యిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు అధికారం చేపట్టిన తొలి రోజే ఎన్డీఏ కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఐదు సంతకాలు చేయడం శు భపరిణామమని వారు పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్యను నిర్మూలించడంలో భాగంగా మెగా డీఎస్సీ ప్రకటించి సంతకం చేయడం, ఏకంగా 16, 364 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసేందుకు గాను నోటిఫికేషన్ ఇచ్చేలా నిర్ణయం తీసుకోవడం సంతోషాదాయకమన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఇచ్చే పింఛన్లను పెంచినట్టు ప్రకటించడం హర్షణీయమని వారు చెప్పారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం ప్రగతి పదం వైపుకు పయనించగలదన్న ఆశాభావాన్ని పెట్టెలి.దాసుబాబు, శెట్టి.బాబురావు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మహాదేవ్, కిల్లో.నాగరాజు, పాడి చందు,కె. త్రినాధ్, అర్జున్, తులావతి కిల్లో.ద్రౌపతి, గంగ, ఝాన్సీ, సహదేవ్, రాజు, కిల్లో.శ్యామ్, ఎల్బీ. భీమరాజు, వెంకట్రావు, గెన్ను, సోమరాజు, లక్ష్మణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెం 3 కు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్



**అరకులోయ, జూన్ 15, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 3 కు తక్షణమే చట్టబద్ధత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ విభాగం చైర్ పర్సన్ పాచిపెంట.శాంత కుమారి డిమాండ్ చేశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా అరుకు బహిరంగ సభలో జీవో నెంబర్ 3పై నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలన్నారు. రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టిన చంద్రబాబుకు గిరిజనులపై నిజంగా ప్రేమాభిమానాలు ఉన్నట్టయితే జీవో నెంబర్ 3 పునరుద్ధరణపై తగు చర్యలు చేపట్టి న్యాయం చేకూర్చాలని ఆమె డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరణ కోసం ప్రధానంగా ఎన్డీఏ కూటమి గిరిజన మంత్రి, గిరిజన ఎంపీ, ఎమ్మెల్యేలు పెదవి విప్పాలన్నారు. గత ప్రభుత్వం వైసిపి గిరిజన హక్కులు, చట్టాలను కాపాడడంలో పూర్తిగా విఫలమయిందని, ముఖ్యంగా దయనీయ పరిస్థితుల్లో జీవిస్తున్న ఆదివాసులకు ఉపాధి కల్పించడంలో నిర్లక్ష్య వైఖరిని అవలంబించిందని ఆమె విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రిగా కొణిదెల పవన్ కళ్యాణ్, గిరిజన సంక్షేమశాఖ మంత్రిగా గుమ్మడి సంధ్యారాణి, మానవ వనరుల అభివృద్ధిశాఖ, విద్యాశాఖామాత్యులుగా నారా. లోకేష్, హోంశాఖ మంత్రిగా వంగలపూడి.అనిత బాధ్యతలు చేపట్టడం పట్ల జాతీయ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆదివాసి నాయకురాలు పాచిపెంట.శాంతకుమారి శుభాకాంక్షలు తెలిపారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమేశ్వర రావు, చిన్నస్వామి, కొర్ర. మితుల, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేసవి కరాటే శిక్షణ పొందిన చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేత



**నర్సీపట్నం, జూన్ 15, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం ఆర్ పి మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో వేసవి కరాటే శిక్షణ పొందిన చిన్నారులకు శనివారం సర్టిఫికెట్లు, మెమెంటోల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైయూన్ రియో షోటోకాన్ కరాటే డో ఇండియా సౌజన్యంతో నిర్వహించిన వేసవి కరాటే శిక్షణలో 80 మంది చిన్నారులకు కరాటే లో శిక్షణ అందించారు. ఆర్.పి మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చైర్మన్ వెలగా నారాయణరావు, డైరెక్టర్ పి వి ఎం నాగజ్యోతి చిన్నారులకు సర్టిఫికెట్లు మెమెంటోలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ నాగజ్యోతి మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వాన్నే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కూడా కలిగిస్తాయని, ముఖ్యంగా ఆడపిల్లలు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందడం నేటి సమాజంలో చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో స్టాన్స్ ఫోర్డ్ స్కూల్ ప్రిన్సిపాల్, ఇంటర్నేషనల్ స్విమ్మర్ కే సాహితి, అకాడమీ కోచ్ ప్రసాద్, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రాక



**విజయనగరం, జూన్ 15 ,మేజర్ న్యూస్:** రాష్ట్ర ఎం.ఎస్. ఎం.ఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత, సంబంధాల శా ఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదివారం ఉదయం జిల్లాకు చేరుకుంటారు. మంత్రి పదవి చేపట్టి, జిల్లాకు తొలిసారిగా వస్తున్న శ్రీనివాస్ కు ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మంత్రి శ్రీనివాస్ ఆదివారం ఉదయం విశాఖపట్నంలో 9 గంటలకు బయలుదేరి, 10 గంటలకు జిల్లాకు చేరుకుంటారు. ముందుగా శ్రీ పైడితల్లి అమ్మవారి దర్శనం చేసుకుంటారు. టిడిపి పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో ఉదయం 10.30కి పాత్రికేయుల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం 12 గంటలకు తమ స్వస్థలం గంట్యాడ వెళ్లి, స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. అక్కడినుంచి 12.45 కి గజపతినగరం వెళ్లి, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం విజయనగరంలోని తమ స్వగృహం చేరుకుంటారు. మధ్యాహ్నం 3.30 గంటలు నుంచి జిల్లాపరిషత్ అతిది గృహంలో సందర్శకులను కలుస్తారు. రాత్రి విజయనగరంలోని బస చేస్తారు.

## 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ



**మెలియాపుట్టి, జూన్ 15, మేజర్‌న్యూస్:** మెలియపుట్టి మండలంలో అత్యవసర సేవలు కోసం ఏర్పాటు చేసిన 108 అంబులెన్స్ పనితీరును పలాస డివిజన్ పర్యవేక్షణ అధికారి జగన్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. అంబులెన్స్ లో ఉన్న పరికరాలు, మందులు, రికార్డులను పరిశీలించారు. పేద ప్రజలకు 108 సేవలు సక్రమంగా అందించాలని 108 సిబ్బంది ఈయంటి సరోజని, పైలట్ చంద్రశేఖర్ లకు సూచించారు. మెలియపుట్టి మండల ప్రజలందరూ 108 సేవలను సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

## రైతులకు వరి విత్తనాలు పంపిణీ



**మెలియాపుట్టి, జూన్ 15, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అవసరమైన వరి విత్తనాలను సబ్సిడీ ధరలకే అందిస్తున్నారని మెలియాపుట్టి మండలం జనసేన నాయకులు దుక్కబాలరాజు అన్నారు. మెలియాపుట్టి మండలం మర్రిపాడు. సి. గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో రైతులకు వరి విత్తనాలను శనివారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ మరియు ఎస్టీ రైతులకు 90 శాతం సబ్సిడీతో విత్తనాలు అందించడంతోపాటు బీసీ రైతులకు 30 శాతం సబ్సిడీకి విత్తనాలు అందిస్తున్నారు అన్నారు. రైతులకు కావలసిన వరి విత్తనాలు రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న వరి విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో పత్రీ మణికంఠ ,తెలుగుదేశం పార్టీ నాయకులు రవ్వల గణపతి రావు, దీనబంధుపురం సర్పంచ్ ప్రతినిధి ఎస్.. వెంకటేష్, వార్డ్ మెంబర్లు, అగ్రికల్చర్ అసిస్టెంట్ త్రినాధ రావు, సిబ్బంది, నక్క భాస్కరరావు, రైతులు పాల్గొన్నారు.

## మధ్యానికి బానిసయ్ వ్యక్తి ఆత్మహత్య

**మక్కువ, జూన్ 15, మేజర్‌న్యూస్:** మధ్యానికి బానిసయ్ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని వెంకటబైరిపురం గ్రాములో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు అందించిన వివరాలు మేరకు మరడ ఈశ్వరరావు మధ్యానికి బానిసయ్ చేసేదిలేక తరుచు డిబ్బులివ్వమని యింట్లో వాళ్ళని అడిగేవాడు. ఈ నెల 8 న యధావిధిగా డబ్బులు ఇవ్వమని అడుగగా యిచెందుకు భార్య కృష్ణవేణి నిరాకరించడంతో చచ్చిపోతానని బెదిరించగా, ఎప్పటిలాగే అంటుంటాడని వారు పట్టించుంచుకోకపోవడంతో ఊహించని విధంగా మరడ ఈశ్వరరావు గడ్డి మందు తాగేడు. పరిస్థితి విషమించడంతో అక్కడ నుండీ ప్రథమ చికిత్స నిమిత్తము మక్కువ పిహెచ్సీకి తరలించగా, మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం జెమ్స్ దావఖానాకు తీసుకోని వెళ్ళి చికిత్స అందిస్తుండగా శుక్రవారం రాత్రి మరడ ఈశ్వరరావు (37) మరణించడంతో భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు యస్సై పి నరసింహమూర్తి తెలియజేసారు.

## పియంఆర్సి రోడ్‌లో నూతనంగా ఏర్పాట



**సీతంపేట, జూన్ 15, మేజర్‌న్యూస్:** స్థానిక పియంఆర్సి రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వివేకానంద విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యంఈఓలు ఆనందరావు,సూర్యచంద్రరావు సర్పంచ్ ఆరిక కళావతి,వివిబి సొసైటీ అధ్యక్షులు కుండంగి సరస్వతి, మరియు నాయకులు, ప్రజల,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరుని సన్నిధి లో జయకృష్ణ



**సీతంపేట, జూన్ 15, మేజర్‌న్యూస్:** స్థానిక తిరుమల తిరుపతి దేవస్థానం లో నూతనం గా ఎమ్మెల్యే పదవి చేపట్టిన నిమ్మక జయకృష్ణ, తోటపల్లి ప్రాజెక్టు మాజీ ఛైర్మన్ పాండురంగ సీతంపేటలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు ఆశీర్వచనాలు అందజేశారు. స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెదేపా విజయానికి కృషి చేసిన బోయినకు ఘన సత్కారం



**కోటబొమ్మాళి, జూన్ 15, మేజర్‌న్యూస్:** టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యులుగా కింజరాపు అచ్చెన్నాయుడు గెలుపునకు కృషిచేసిన తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ కన్వీనర్ బోయిన గోవిందరాజులను కోటబొమ్మాళి లోని రెడ్డికి వీధికి చెందిన నాయకులు, కార్యకర్తలు ఆయనను పుష్ప గుచ్చం ఇచ్చి దుశాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమ్మకట్టు శ్రీనివాసరెడ్డి, కమ్మకట్టు మోహన్ రెడ్డి, కళ్లి కృష్ణారెడ్డి, జి. వి రెడ్డి, యన్ వి రెడ్డి, మూగి త్రినాదరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 19న నర్సీపట్నంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



**నర్సీపట్నం, జూన్ 15, మేజర్‌న్యూస్:** ఈనెల 19న స్థానిక షిరిడి సాయిబాబా ఆలయం వద్ద నర్సీపట్నం శ్రీ షిరిడిసాయి సేవా సమాజ్ ఆధ్వర్యంలో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వైద్యులతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు స్థానిక షిరిడి సాయి సేవా సమాజ్ అధ్యక్షుడు కర్రి రాంగోపాల్ తెలిపారు. బుధవారం ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు వైద్యులు రోగులను పరీక్షిస్తారన్నారు. అన్ని రకముల కంటి వ్యాధులకు ఉచిత పరీక్షలు నిర్వహించడమే కాకుండా, ఆపరేషన్ అవసరమైన నిరుపేదలకు వైద్యుల సలహా మేరకు ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తారని రామ్ గోపాల్ తెలిపారు.

# ఇంట్లోనే కులం, ఇంటి బయటకు వస్తే మనమంతా హిందువులం, బంధువులం




**అచ్యుతాపురం, జూన్ 15, మేజర్‌న్యూస్:** మన కుల దైవాన్ని పూజిద్దాం, కుల గురువులను గౌరవిద్దాం, తోటి వారిని ఆదరిస్తూ సమాజ శ్రేయస్సుకు పాటుపడదాం. ఇంట్లోనే కులం, ఇంటి బయట మనమంతా హిందువులం, బంధువులం అని " సమరసత సేవా ఫౌండేషన్ " ఎలమంచిలి ఖండ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు అన్నారు. శుక్రవారం తంతడి మరియు గండివానిపాలెం గ్రామాలలో "సమరసత సేవా ఫౌండేషన్" ఆధ్వర్యంలో ఇంటింటా ధర్మ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విదేశీ మతాల వల్ల నశిస్తున్న మన కులాచారాలను రక్షించుకుందాం, మన కులచాదాలను, పద్ధతులను భవిష్యత్తు తరాలకు అందించడం కోసం వాటిని అంతరించి కుండా కాపాడుకుందామన్నారు. మన వారిని ఆ మతాలకు ఆకర్షితులు కాకుండా చూసుకోవలసిన భాధ్యత అందరిపైనా ఉందని ,మన ధర్మం గురించి తెలుసుకోవాలని మన ధర్మాన్ని వీడితే చాలా ఇబ్బంది ఎదుర్కోవలసి వస్తుందన్నారు. అనంతరం ఇంటింటికి స్టిక్కరును అతికించి ,కరపత్రం అందించటం జరిింది. ఎలమంచిలి ఖండ ధర్మప్రచారకులు కొల్లి అప్పారావు, మండల సయోజకులు చోడపల్లి సత్యం, ఆత్మకూరు వెంకట్రావు, గండి రాజు, చెల్లిబోయిన దేవుడు, ముమ్మిడి గంగమ్మ, చోడపల్లి ధనలక్ష్మి, లోకనాథ్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# 18న మండలపరిషత్ సర్వసభ్య సమావేశం

## -ఎంపీపీ ఉరిటి రామారావు అధ్యక్షతన సమావేశం
## -సర్వసభ్య సమావేశంకు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, హాజరు కావాలి
## -ఇన్ఛార్జ్ ఎంపీడీవో నాలి అర్జున రావు



**గరుగుబిల్లి, జూన్ 15, మేజర్ న్యూస్:** గరుగుబిల్లి మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఈనెల 18వ తేదీన మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నిర్వ హించను న్నామని ఇంచార్జ్ మండల పరిషత్తు అభివృద్ధి అధికారి నాలి అర్జునరా వు తెలిపారు. ఈమేరకు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండల పరిషత్తు అధ్యక్షులు ఉరిటి రామారా వు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. ఈసమా వేశముకు ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడు హాజరు కాను న్నారని తెలిపారు. అదేవిధంగా మండలపరిషత్ సర్వ సభ్య సమావేశంకు మండల పరిధిలోని ఆయా శాఖల అధికారులు విధిగా హాజరుకావలసి ఉందని ఎంపీడీవో అర్జునరావు పేర్కొన్నారు. ఈసమా వేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, విధిగా హాజరు కావాలని కోరారు.

# సంతోషపురంలో మంచినీటి బావుల్లో క్లోరినేషన్

## - పంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు(రాంబాబు) ఆధ్వర్యంలో కార్యక్రమం
## - మంచినీటి బావులు చుట్టూ నీరునిల్వ ఉండకుండా ఉండేలా చర్యలు



**గరుగుబిల్లి, జూన్ 15, మేజర్‌న్యూస్:** వర్షాకాలం సీజన్ లో వ్యాధులు ప్రబలకుండా ఉండేలా గ్రామపంచాయతీల్లోని మంచినీటి బోరుబావుల్లో క్లోరినేషన్ చేసేం దుకు తగుచర్యలు చేపట్టడం జరుగుతుందని సంతోషపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాంబాబు) అన్నారు. మండల పరిధిలోని సంతోషపురం గ్రామపంచాయతీ పరిధిలోని సంతోషపురం, కొత్తసంతోషపురం, ఖడ్గవలస, పిట్టలమెట్ట, తదితర గ్రామాల్లోని మంచినీటి బోరుబావుల్లో క్లోరినేషన్ కార్యక్రమమును శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలో చేపడుతున్న క్లోరినేషన్ పనులను మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు ,సర్పంచ్ తవిటి నాయుడు (రాంబాబు)లు పరి శీలించారు. ఈసందర్భంగా ఈ ఓ పి ఆర్ డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లోని మంచినీటి బావులుతో పాటు బోరుబావుల సమీపంలో మురుగునీరు నిలువ ఉండకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈపరి శీలనలో గ్రామ సచివాలయ సిబ్బం దితో పాటు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కన్నబాబు రాజు చేసిన అవినీతి, భూ కబ్జాలుపై దర్యాప్తు చేయాలి

## కోరుపోలు చిన్నా రావు.. కూటమి నాయకులు



**అచ్యుతాపురం, జూన్ 15, మేజర్‌న్యూస్:** మండలం కొండకర్లలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు అనంతరం మాజీ ఎమ్మెల్యే కన్నబాబు రాజు ఏర్పాటు చేసిన సమావేశానికి స్పందనగా బీజేపీ నాయకులు దొప్పెర్ల సర్పంచ్ కోరుపోలు చిన్నారావు మరియు కూటమి నాయకులు ద్వారపురెడ్డి బాబ్జి,రాజాన బాషా మాట్లాడుతూ ఎన్నికల్లో కన్నబాబు రాజు ఓడిపోయి నియోజకవర్గ ప్రజలకు వైసీపీ నాయకులకు,కార్యకర్తలకు అండగా ఉండాల్సింది పోయి నేను వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను అని చెప్పి తప్పుకోవడం కాదని ప్రతిపక్ష పాత్రను పోషించి మీ నీతి నిజాయితీని నిరూపించుకోవాలని మీరు ఎటువంటి అవినీతి చేయకపోతే నియోజకవర్గంలో మీకున్న భూముల యొక్క సర్వే నెంబర్లు బహిరంగంగా ప్రకటించాలని స్థానిక కంపెనీలో చేసిన అవినీతి అక్రమాలను బయట పెడతామని అలాగే కన్నబాబు పై సిట్ దర్యాప్తు చేయాలని ఎమ్మెల్యే విజయ్ కుమార్ ను కోరుతామని పుష్కర కాలంగా నియోజకవర్గ ప్రజలు తరపున ప్రతిపక్ష పాత్ర వహిస్తూ నాయకులకు,కార్యకర్తలకు అండగా నిలిచి నియోజకవర్గంలోని అత్యధిక మెజార్టీ తో యలమంచిలి ఎమ్మెల్యేగా గెలిచిన ఘనత విజయ్ కుమార్ కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ,ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేదంలో 'వర్మ థెరపీ'తో వివిధ వ్యాధుల నయం



**విశాఖపట్నం, జూన్ 15, మేజర్‌న్యూస్:** ఆయుర్వేదంలో 'వర్మ థెరపీ'తో వివిధ వ్యాధులు నయం చేయవచ్చని శ్రీ వర్మ ఆయుర్వేద హాస్పిటల్స్ (చెన్నై) మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గౌతమన్ కృష్ణమూర్తి తెలిపారు. ఇది మానవ శరీరంలోని ముఖ్యమైన పాయింట్లపై ఆధారపడి ఉంటుందన్నారు. ఆయుర్వేదం అనేది శరీరం, మనస్సు, ఆత్మ సమతుల్యతను కాపాడుకునే లక్ష్యంతో భారతదేశం నుంచి వచ్చిన సంప్రదాయ ఔషధం అన్నారు. ఆయుర్వేదంలోని వివిధ చికిత్సల్లో వర్మ థెరపీ ప్రత్యేకంగా నిలుస్తుందన్నారు. వర్మ థెరపీ అనేది వేల సంవత్సరాలుగా పాటిస్తున్న సంప్రదాయ చికిత్సా విధానమన్నారు. ఇది తమిళ సిద్ధ వైద్యంలో అంతర్భాగం, కలరిపయట్టు, పురాతన యుద్ధ కళ అన్నారు. వర్మ థెరపీకి సంబంధించిన మొదటి సూచనలు తమిళ సాహిత్యంలో కనిపిస్తాయని తెలిపారు. దీన్ని ఎవరు కనుగొన్నారు? లేదా ఎప్పుడు అభివృద్ధి చేశారు? అనే దానిపై కచ్చితమైన సమాచారం లేదన్నారు. ఈ చికిత్సను అభ్యసించిన వారు ఇది చాలా ప్రయోజనకరంగా ఉన్నట్లు కనుగొన్నారని తెలిపారు. వర్మ థెరపీ పునాది మానవ శరీరంలోని 108 కీలక అంశాలలో ఉందన్నారు. ఈ పాయింట్లు ప్రాణశక్తి (ప్రాణ) పనిచేసే కేంద్రాలుగా నమ్ముతారన్నారు. ఈ పాయింట్ల పరిస్థితులను సమతుల్యం చేయడం ద్వారా, వ్యాధులను నయం చేయడం సాధ్యపడుతుందని పేర్కొన్నారు. వర్మ థెరపీలో, 108 ముఖ్యమైన పాయింట్లు మూడు రకాలుగా వర్గీకరించబడ్డాయన్నారు. ఉలకార్ వర్మ.. ఇవి సమృద్ధిగా ప్రాణశక్తితో కూడిన శక్తివంతమైన అంశాలన్నారు. సత్తి వర్మ.. ఇవి వైద్య చికిత్సలలో ఉపయోగించే చికిత్సా అంశాలన్నారు. పొన్ వాయు వర్మ.. ఇవి శరీరం పనితీరుకు చాలా బలమైన అంశాలన్నారు. వర్మ థెరపీలో వివిధ ప్రయోజనాలు కలవన్నారు. నొప్పి తగ్గింపు.. ఇది శరీరంలోని వివిధ రకాల నొప్పులను తగ్గిస్తుందన్నారు. మెరుగైన రక్త ప్రసరణ.. శరీరం అంతటా రక్త ప్రసరణను మెరుగుపరుస్తుందన్నారు. నాడీ వ్యవస్థ నియంత్రణ.. నాడీ వ్యవస్థను సమతుల్యం చేస్తుందన్నారు. ఉమ్మడి చికిత్స.. ఉమ్మడి సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. ఒత్తిడి తగ్గింపు.. ఒత్తిడిని తగ్గిస్తుందని, మానసిక ప్రశాంతతను ప్రోత్సహిస్తుందని తెలిపారు. వర్మ చికిత్సలో అనేక కీలక పద్ధతులు కలవన్నారు. వర్మ కైచల్ (మసాజ్).. జీవిత శక్తిని సమతుల్యం చేయడానికి ముఖ్యమైన పాయింట్లను మసాజ్ చేయడమన్నారు. వర్మ తిరుమల్.. జీవశక్తిని క్రమబద్ధీకరించడానికి స్టిమ్యులేటింగ్ పాయింట్లు ఉనగనాయన్నారు. వర్మ బంధం.. చికిత్స కోసం థ్రెడ్ లేదా క్లాత్ వంటి పదార్థాలతో పాయింట్లను కట్టడం ఉందన్నారు. వర్మ థెరపీ సూత్రాలు ఇలా ఉన్నాయన్నారు. అవి ప్రెజర్ అప్లికేషన్.. పాయింట్లకు వర్తించే ఒత్తిడి మొత్తం కీలకం అన్నారు. అధిక ఒత్తిడికి దూరంగా ఉండాలన్నారు. మసాజ్ టెక్నిక్.. మసాజ్ నెమ్మదిగా, స్థిరంగా ఉండాలన్నారు. ఆహారపు అలవాట్లు.. చికిత్స సమయంలో ఆరోగ్యకరమైన ఆహారాన్ని అనుసరించడం చాలా అవసరమన్నారు. వర్మ చికిత్స ఆధునిక వైద్య పద్ధతులతో అనుసంధానించబడిందన్నారు. కొన్ని కీలక ఆధునిక అప్లికేషన్లు ఇవన్నారు. ఆరోగ్య కేంద్రాలు.. అనేక ఆధునిక ఆరోగ్య కేంద్రాలు వివిధ వ్యాధుల చికిత్సకు వర్మ థెరపీని ఉపయోగిస్తున్నాయని తెలిపారు. పేషెంట్ ట్రీట్‌మెంట్.. రోగాలను నయం చేయడానికి వైద్యులు రోగుల చికిత్సలో వర్మ థెరపీని ఉపయోగిస్తున్నారు. మానసిక ఆరోగ్య చికిత్స.. మానసిక ఆరోగ్య చికిత్సలలో వర్మ థెరపీ ప్రయోజనాలు గుర్తించబడ్డాయన్నారు.

# హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అవగాహన సదస్సు

## హెరిటేజ్ డైరీ మేనేజర్ కూండ్రపు శేషు



**అచ్చుతాపురం, జూన్ 15, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం గొల్లల పాలెం గ్రామం లో గురువారం సాయంత్రం హెరిటేజ్ డైరీ మేనేజర్ కూండ్రపు శేషు అవగాహన సదస్సు కార్యక్రమం పాడి రైతులు అందరితో నిర్ణయించడం జరిగింది మేనేజర్ కూండ్రపు శేషు మాట్లాడుతూ పాడి రైతులందరకు పాలల్లో మెలికల గురించి పూర్తిగా వివరించడం జరిగింది రైతులందరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు హెరిటేజ్ డైరీ లో పాలు పోసిన అందరికీ రైతుకి హెరిటేజ్ డైరీ పాడి రైతులు పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ 50 రూపాయలకు అదే విధంగా ఆడపెయ్య పుట్టుటకు 500 రూపాయలకే కృత్రిమ గర్భధారణ రైతులకు అందించబడును తెలిపారు అంతేకాకుండా హెరిటేజ్ డైరీ పాడి రైతులకు అండగా ఉంటుందని తెలిపారు హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న ప్రతి గ్రామములో పశువులకు కృత్రిమ గర్భధారణ అందరికీ అందుబాటులో ఉంటావని తెలిపారు హెరిటేజ్ డైరీ మేనేజర్ కూండ్రపు శేషు రైతులందరితో మాట్లాడుతూ హెరిటేజ్ డైరీ జిల్లాలో అన్ని డైరీలు కంటే ఎక్కువ రేటు చెల్లిస్తుందని అదేవిధంగా హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతు యాక్సిడెంట్ లో చనిపోతే రెండు (200000)లక్షలు సహజ మరణానికి 50,000 రూపాయలు

హెరిటేజ్ డైరీ కుటుంబం నామినికి అందజేస్తుందని తెలిపారు మన గ్రామంలో హెరిటేజ్ డైరీ రావడం అందరికీ సంతోషంగా ఉందని తెలిపారు మిగతా డైరీలు కంటే ఎక్కువ రేటు ఇస్తుందని రైతులందరితో చెప్పారు ఈ కార్యక్రమంలో వేటినేరి అసిస్టెంట్ సి హెచ్ రాము ఎమ్ సూపర్వైజర్ గోవిందు వెంకట్రావు మధు వరలక్ష్మి మొదలైన రైతులు పాల్గొన్నారు.

# మాజీ సైనికులకు ఎంపానల్మేంట్ వైద్య సదుపాయం కలిపించాలి



**విజయనగరం టౌన్, జూన్ 15, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా మాజీ సైనికులు, వితంతువులు, తమ వైద్య చికిత్స కోసం, సిఎస్డి క్యాంటీన్ సామాన్లు కోసం విశాఖపట్నం వెళ్లాలంటే నానా అవస్థలు పడవలసి వస్తుందని, జిల్లాలో ఎంపెనెల్మెంట్ ఆసుపత్రి మెడికేర్ కి ఇవ్వాలని ఎన్నో వినతి పత్రాలు మాజీ సైనిక సంక్షేమ పెద్దలు అందరం కలిసి ఇచ్చామని, ఇంతవరకు ఎం పేనల్ మెంట్ ఆసుపత్రి ప్రారంభించకపో వడం, సోచనీయము. జిల్లాలో కొం తమంది సీనియర్ సిటిజన్స్ బస్సు ఎక్కలేని, ప్రయాణం చేయలేని, ము దుకుల నొప్పులు రకరకాల సమస్య లతో, మాజీ సైనికులు వితంతువులు బాధపడుతు న్నారని, తక్షణమే సైనిక సంక్షేమ అధికారి చొరవ తీసుకుని ఎం పానల్మేంట్ వైద్య సదుపాయం గూర్చి చొరవ తీసుకుంటారని కోరుతున్నాము. కేంద్ర రాష్ట్రంలో సుపరిపాలన ప్రభుత్వాలు వచ్చిన దృష్ట్యా రాజకీయంగా కూడా మేము ఆసుపత్రి సి. ఎస్. డి. కాంటీన్ సాధించుకుంటామని, విజయనగరం జిల్లా మాజీ సైనిక సంక్షేమ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు దేవర ఈశ్వరరావు, కార్యదర్శి బారుకుల వెంకట్రావు, ప్రసన్న కుమార్, వివేక్, బిజెపి నాయకులు దంతినాడఅప్పలా చారి కొంతమంది మాజీ సైనికులు, రాంప్రసాద్, వేమలి రమణ, తదితర మాజీ సైనికు ఉద్యోగుల వితంతువులు డిమాండ్ చేస్తున్నారు.

# అన్న క్యాంటీన్ల పునరుద్ధరణకు ప్రణాళిక సిద్ధమైంది




**పలాస/మందస, జూన్ 15, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం ప్రభుత్వం అన్న క్యాంటీన్ల పునరుద్ధరణకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధమైంది. సెప్టెంబరు 21లోగా 203 క్యాంటీన్లు ప్రారంభించనున్నారు. పుర, నగరపాలక సంస్థల కమిషనర్లతో పాటు ప్రజారోగ్యం, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను ఇందులో భాగస్వాములను చేశారు. 2019లో ప్రారంభించిన క్యాంటీన్ల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి, వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్లను ప్రభుత్వం ఆదేశించింది. గతంలో మంజూరుచేసిన 203 క్యాంటీన్ భవనాల్లో 184 వరకు అప్పట్లో పూర్తయ్యాయి. పాత డిజైన్ మేరకు మిగిలిన వాటి నిర్మాణ పనులకు టెండర్లు పిలవాలని ప్రభుత్వం సూచించింది. ఏర్పాటుకు కార్యాచరణ ఇలా... జూన్ 15: పట్టణ స్థానిక సంస్థల కమిషనర్లు తమ పరిధిలోని క్యాంటీన్లను పరిశీలించి భవనం తాజా పరిస్థితి, ఫర్నిచర్, ఐఓటీ (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్) పరికరాలు, ఇతర అవసరాలపై ప్రాథమిక నివేదిక రూపొందించాలి. జూన్ 19: క్యాంటీన్ల పునరుద్ధరణకు పాత డిజైన్ ప్రకారం భవన నిర్మాణ పనులకు మున్సిపల్ ఇంజినీర్లు, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులతో కలిసి కమిషనర్లు అంచనాలు సిద్ధం చేయాలి. జూన్ 30: ఇప్పటికీ భవన నిర్మాణాలు జరగని క్యాంటీన్లకు కొత్తగా పనులు చేపట్టేందుకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కమిషనర్లు స్థలాలను ఎంపికచేయాలి. క్యాంటీన్లలో నిర్వహిస్తున్న వార్డు సచివాలయాలను ఖాళీ చేయించి వాటికి ప్రత్యామ్నాయ భవనాలు చూడాలి. జులై 30: క్యాంటీన్లకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం సరఫరా చేసే ఏజెన్సీలను ఖరారు చేయాలి. ఐఓటీ పరికరాల సమీకరణ, క్యాంటీన్ల పర్యవేక్షణ, స్మార్ట్ బిల్లింగ్, విరాళాల నిర్వహణకు సాఫ్ట్వేర్ కోసం సంస్థలను ఖరా రు చేయాలి. అగస్టు 10: క్యాంటీన్ భవన నిర్మాణ పనులు, కొత్తపరికరాలు, సాఫ్ట్వే ర్ సమీకరణ, ఇతర మౌలిక సదుపాయాలకు ఏజెన్సీలతో చేసుకున్న ఒప్పందాలకు ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవాలి. అగస్టు 15: మిగిలిన క్యాంటీన్ భవనాల నిర్మాణ పనుల కోసం టెండర్లు పిలిచి గుత్తేదారు సంస్థలతో అగ్రిమెంట్ చేయాలి. తాగునీరు, విద్యుత్తు, ఇంటర్నెట్ సహా సదుపాయాలన్నీ కల్పించాలి.

# అంగన్వాడి కేంద్రాల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

## -ఐసిడిఎస్ సూపర్వైజర్లు రౌతు లక్ష్మి, అరుణకుమారిలు
## -అంగన్వాడిలో చదివిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి



**గరుగుబిల్లి, జూన్ 15, మేజర్‌న్యూస్:** కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని రావివలస, పెదగుడబ సెక్టార్ల పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో శనివారం ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు రౌతు లక్ష్మి ,అరుణ కుమారిల ఆధ్వర్యం లో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రావివలస, సంతోష పురం, పెదగుడబ తదితర గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల తల్లిదండ్రులతో సమావేశ మును ఏర్పాటు చేసి గత సంవత్సరంలో అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న పిల్లలు ఏమి నేర్చుకున్నారు, వారి ఎదుగుదలకు ఎలా సహాయపడింది, తదితర అంశాలను సూపర్వైజర్ లు లక్ష్మి, అరుణకుమారిలు వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చదువుకున్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు స్వేచ్ఛ పూరితమైన విద్యను అందించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమం అనంతరం ఒకటవ తరగతిలో చేరేందుకు అర్హత పొందిన పిల్లలకు ధృవపత్రాలను సూపర్వైజర్లు లక్ష్మి ,అరుణకుమారిలు అందజేశారు.

## ఈదురు గాలులకు

# ఐటిడిప పార్కులో నేలకొరిగిన చెట్లు

## -గాలుల తీవ్రతకు పార్కులోని సామాగ్రి ధ్వంసం
## -దాదాపు లక్షరూపాయలు పైబడి వాటిల్లిన నష్టం



**గరుగుబిల్లి, జూన్ 15, మేజర్‌న్యూస్:** తోటపల్లి ప్రాజెక్టు కుడి మట్టికట్ట వద్ద వున్న ఐటీడీఏ పార్కులో శుక్రవారం సాయంకాలం వీచిన ఈదురు గాలులకు చెట్లు నేల కొరిగాయి. అదేవిధంగా పిల్లలు ఆడుకునేందుకు వీలుగా పార్కులో ఏర్పాటు చేసిన వస్తు సామాగ్రి ఈదురు గాలులకు ధ్వంసం అయింది. ఈదురు గాలులు కారణంగా పార్కులోని వస్తు సామాగ్రి ధ్వంసం అవడంతో దాదాపు లక్ష రూపాయలు పైబడి నష్టం వాటిల్లిందని పార్కుకు సంబంధించిన సిబ్బంది పేర్కొన్నారు. ముఖ్యంగా పార్కులో పిల్లలు ఆడుకునేందుకు వీలుగా ఏర్పాటుచేసిన ట్రాంపోలిన్ తో పాటు బౌన్సీ పాడవడంతో యుద్ధ ప్రాతిపదికన కొత్తవి ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది. పార్కు వచ్చే పిల్లలు ట్రాంపోలిన్, బౌన్సీ తో ఎక్కువగా ఆడుకుంటారని సిబ్బంది పేర్కొన్నారు. పార్కు ప్రారంభంలో అందంగా ఉండేందుకు రహదారికి ఇరువైపులా కొంతమేర ఏర్పాటు చేసిన పువ్వుల చెట్లు ఈదురు గాలులకు నేలకొరిగాయని పేర్కొన్నారు. అదేవిధంగా పార్కు లోపల ఉన్న టేకు చెట్లు గాలుల తీవ్రతకు నేలకొరిగాయి. కుడిమట్టి కట్టపై బోట్ షికారు సిబ్బంది ఉండేందుకు వీలుగా తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్ గాలుల తీవ్రతకు కుడి మట్టికట్ట గట్టుపై ఎగిరి పడిందని బోటుషికారు సిబ్బంది పేర్కొన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే పట్టించు కుని పార్కులో పిల్లలు ఆడుకునేందుకు వీలుగా వస్తుసామాగ్రిని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాల్సి ఉందని పలువురు అంటున్నారు.

## శివ్వాం పంచాయతీలో

# ముమ్మరంగా పారిశుధ్యం పనులు

## - పంచాయతీ సర్పంచ్ రాయల పోలమ్మ, కార్యదర్శి అప్పారావుల ఆధ్వర్యంలో కార్యక్రమం
## - కాలువల్లో పూడికలు తొలగించేందుకు చర్యలు



**గరుగుబిల్లి, జూన్ 15, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయతీల్లో రెండవ విడత పారిశుధ్యం పనులు చేపట్టడంతో పాటు దోమలనివారణ మందును పిచికారి చేస్తున్నారు. ఈమేరకు శివ్వాం గ్రామ పంచాయతీలో శనివారం గ్రామంలోని ఆయా వీధుల్లోని పక్కా కాలువల్లో పూడికలు తొలగించిన అనంతరం దోమల నివారణ మందును పిచికారి చేయించడంతో పాటు బ్లీచింగ్ వేయించడం జరుగుతోందని గ్రామపంచాయతీ సర్పంచ్ రాయల పోలమ్మ, పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావులు తెలిపారు. శివ్వా%శీ% గ్రామ పంచాయతీలో చేపడుతున్న పారిశుధ్యం పనులను మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు పరిశీలించారు. మండల పరిధిలోని ఆయా గ్రామపంచా యతీల్లోని పక్కాకాలువల్లో పూడికలు తొలగింపు పనులతో పాటు గ్రామపంచాయతీల శివార్లలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు తెలియజేశామని ఈ ఓ పి ఆర్ డి పేర్కొన్నారు.

# తోటపల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

## -దాతల సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం
## -ఈవో వి వి సూర్యనారాయణ వెల్లడి



**గరుగుబిల్లి, జూన్ 15, మేజర్‌న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం ఉత్తరాంధ్ర చిన తిరుపతిగా పేరుగాంచిన తోటపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజా కార్య క్రమాలు జరిగాయి. ఈసందర్భంగా ఉదయం సుప్రభాతసేవ ,ఆరాధన, మంగళశాసనములు, విశేష హోమములు, తదితర పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు జరిపారు. అదేవిధముగా దాతల సహకారంతో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించామని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి వి సూర్యనారాయణ వెల్లడించారు. ఈకార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు , పెదారపు పోలిరాజు, వడ్డి మహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# మండలానికి అరకొర పాఠ్య పుస్తకాల సరఫరా

## - సర్దుబాటులో కూడా ఎంఈఓ ఇష్టారాజ్యం

## -పాఠశాల పున ప్రారంభం కావాలని ఆర్జెడి ఆదేశాలు కూడా భేఖాతర్



**పూసపాటిరేగ, జూన్ 15, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలు తెరుచుకొని మూడు రోజులు కావస్తున్న పాఠ్య పుస్తకాల పంపిణీ పూర్తి కాకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో ఉన్న పాఠశాలకు అరకొర పాఠ్య పుస్తకాలు వచ్చాయి అంటూ మండల విద్యాశాఖ అధికారులు పాఠ్యపుస్తకాలను సకాలంలో పూర్తి చేయకపోవడంపై పలు విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. మండల విద్యా వనరుల కేంద్రానికి ఇద్దరు ఎంఈఓ లతోపాటు మండల రిసోర్స్ సిబ్బంది అందుబాటులో ఉన్నప్పటికీ పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రహాసనంగానే సాగుతోంది. మండలానికి పాఠ్య పుస్తకాలు వేసవి సెలవుల్లోనే చేరుకున్నాయి. పార్టీ పుస్తకాలు ఏ మేరకు వచ్చాయి, సకాలంలో ఎలా పాఠశాలకు పంపిణీ చేయాలన్న దానిపై జిల్లా విద్యాశాఖ అధికారి తో పాటు ఆర్ జె డి కూడా ఆకస్మిక తనిఖీలను! నిర్వహించారు. పాఠ్య పుస్తకాలు, విద్యా కానుకలు సకాలంలో పాఠశాలకు పంపిణీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలంటూ ఉన్నతాధికారులు మండల విద్యాశాఖ అధికారులకు దిశా నిర్దేశం చేసినప్పటికీ పెడచెవిన పెట్టినట్లే అయ్యిందంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ పూర్తిస్థాయిలో పాఠ్య పుస్తకాలు సరఫరా కాకపోవడం వలన విద్యార్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాఠ్యపుస్తకాలు, విద్యా కానుకలు సకాలంలో పంపిణీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలంటూ విద్యాశాఖ అధికారులను విద్యార్థులు కోరుతున్నారు.

## జనసేన అధ్యక్షుడిని కలిసిన పంచాయితీ కార్యదర్శిలు



**పూసపాటిరేగ, జూన్ 15, మేజర్‌న్యూస్:** మండలంలోని గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు మండల జనసేన అధ్యక్షుడు జలపారి అప్పడిదొర( శివ) ను గుండపరెడ్డి పాలెం లో శనివారం కలిసారు. నెల్లిమర్ల నియోజకవర్గం లో తొలిసారిగా జనసేన పార్టీ తరఫున లోకం మాధవి ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో అందుకు చిహ్నంగా జనసేన మండల అధ్యక్షుడు జలపారి శివను పంచాయతీ కార్యదర్శులు అంతా కలిసి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తనను కలిసిన పంచాయతీ కార్యదర్శులను ఉద్దేశించి శివ మాట్లాడుతూ మండలంలో ఉన్న పంచాయతీలలో గ్రామాలు అభివృద్ధి చెందేలా పంచాయతీ కార్యదర్శులు పూర్తి సహాయ సహకారాలను అందించాలని ఈ సందర్భంగా శివ కోరారు. పంచాయతీల అభివృద్ధి కోసం తాను కూడా ఎమ్మెల్యే లోకం మాధవితో చర్చించి ఆర్థిక సహకారాన్ని అందించాలని మాట్లాడనున్నట్లు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు వివరించారు.

## బడి బయటి పిల్లలు గుర్తించి పాఠశాలలో చేర్పించండి



**తెర్లాం, జూన్ 15, మేజర్‌న్యూస్:** మండలంలో గల బడిబట్టి ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేయాలని ఎంపీడీవో బి మధుసూదన్ రావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో నేను బడికి పోతా సమీక్ష కార్యక్రమం పై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిలో చేర్పించేందుకు బడి బయట ఉన్న పిల్లలను గుర్తించడమే కాకుండా వారి తల్లిదండ్రులకు చదువు పట్ల విద్యా ఆసక్తి పై అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా తాసిల్దార్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ చదువు విద్యా ఆవశ్యకత ప్రజలకు వివరించి బడి మానేసిన పిల్లలను తిరిగి బడికి చేర్పించేలా కృషి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు .అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారి జె .త్రినాథ రావు మాట్లాడుతూ చదువు మానేయడానికి గల కారణాలు తెలుసుకోవాలని అందుకు తగిన అవగాహన కల్పించి మరల పాఠశాలలకు తరలి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు .అలాగే మండల విద్యాశాఖ అధికారి -2 ఆర్ .పాపారావు పలు సూచనలు సలహాలు అందించారు కార్యక్రమంలో స్థానిక జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు ఈశ్వరరావు సిఆర్పి లు ఐఈఆర్టీలు ఎంఆర్సి సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్లు మహిళా కానిస్టేబుల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

**రామభద్రపురం, జూన్ 15, మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ ప్రారంభించమని ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. కామేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారులు, శ్రీ తిరుమల ప్రసాద్, శ్రీ పెంటయ్యలు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులకు కొత్త సిలబస్ ప్రారంభమవుతుందని ఎంఈఓ శ్రీ తిరుమల ప్రసాద్ గారు అన్నారు. ఒకటో రెండో టైటిల్స్ వినహాయించి దాదాపు పాఠ్య పుస్తకాలన్నీ పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని ఎంఈఓ -2 తెలిపారు. విద్యార్థులు పాఠ్య పుస్తకాలను నోట్స్ లను భద్రంగా వాడుకోవాలని నాణ్యమైన విద్యను అందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సత్వరంగా ఏర్పాట్లు అన్ని చురుగ్గా చేస్తుందని. పాఠశాల సిబ్బంది తరఫునుండి ఉపాధ్యాయ కార్యదర్శి శ్రీ ఎం. మురళీధర్ రావు తెలిపారు. సీనియర్ టీచర్స్ కె.దాలినాయుడు, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు. పంపిణీలో ఉపాధ్యాయులందరూ పాల్గొని శతశాతం పంపిణీకి రంగం సిద్ధం చేస్తున్నట్టు హెచ్ఎం కె. కామేశ్వరరావు గారు తెలిపారు.

### నూతన ఎమ్మెల్యే బేబినాయనను మర్యాద

## పూర్వకంగా కలసిన అంగన్వాడీ కార్యకర్తలు



**బొబ్బిలి, జూన్ 15, మేజర్‌న్యూస్:** బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) అంగన్వాడీ పిఓ విజయలక్ష్మి, సూపర్ వైజర్లు, కార్యకర్తలు కోటలో కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ ఉద్యోగులు తమ బాధ్యతల సక్రమంగా నిరవరతించాలని తెలిపారు.

## బాడంగిలో ఈదురు గాలులతో భారీ వర్షం



**బాడంగి, జూన్15, మేజర్‌న్యూస్:** మండలంలోని బాడంగి, డొంకిని వలస, ముగడ తదితర గ్రామాల్లో శనివారం ఉదయం నుండి భానుడి భగభగ లకు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి మధ్యాహ్నం ఒకేసారి వాతావరణంలో మార్పు వచ్చి ఈదురు గాలులు ఉరుములు మెరుపులు తో కూడిన భారీ వర్షం కురిసింది పిడుగులు కూడా అక్కడక్కడా పడ్డాయి ఈదురు గాలులు ప్రభావంతో కొన్ని దగ్గరలా విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి విద్యుత్తు సరఫరా కు అంతరాయం లేకుండా విద్యుత్తు సిబ్బంది వెంటనే పనులు చేపట్టి వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వెంటనే విద్యుత్తు సరఫరా అందించారు భారీ వర్షం వలన ఒకేసారి వాతావరణం చల్లబడడంతో మండలంలోని ప్రజలు ఉపశమనం పొందారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**సంతబొమ్మాలి, జూన్ 15, మేజర్‌న్యూస్:** మండలంలో మరువాడ పంచాయతీ లోని ఎంపీయుపి పాఠశాలలో విద్యార్థులకు శనివారం పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ మేరకు సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి, విద్యా కమిటీ చైర్మన్ సూరాడ దాసురాజు చేతుల మీదుగా హెచ్ఎం రాజీవ్ విద్యార్థులకు పంపిణీ చేశారు. దాసురాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు.

# పసుపం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

## -ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలకు 8 మంది ఎంపిక



**పూసపాటిరేగ, జూన్ 15, మేజర్‌న్యూస్:** మండలంలోని పసుపం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలో సత్తా చాటారు. ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల్లో 89.5 శాతం తో విద్యార్థులు మండలంలోని ప్రథమ స్థానంలో నిలవగా తాజాగా జరిగిన పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల్లో కూడా సత్తా చాటడం గమనార్హం. మొత్తం 11 మంది పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలకు విద్యార్థుల హాజరవుగా వారిలో 8 మంది విద్యార్థులు ప్రతిభ కనపరిచి వారిలో ఏడుగురికి కాకినాడ జేఎన్టీయూ పాలిటెక్నిక్ కళాశాలలో చదివే ఎందుకో అవకాశం దక్కగా,మరో విద్యార్థికి ఒంగోలులో ఉన్న పాలిటెక్నిక్ ప్రభుత్వ కళాశాలలో చదివేందుకు అర్హత సాధించాడు. పాలిటెక్నిక్ అర్హత పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు రేగులవలస నాగేశ్వరరావు,ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.భవిష్యత్తులో కూడా మరిన్ని మంచి ఫలితాలను సాధించాలని విద్యార్థులను ఆకాంక్షించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాకవి శ్రీశ్రీ వర్ధంతి కార్యక్రమాం

**శృంగవరపుకోట, జూన్ 15, మేజర్‌న్యూస్:** స్థానిక శృంగవరపుకోట తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ శ్రీ మహాకవి విశాఖపట్నంలో ఏప్రిల్ 30 1910,జన్మించారు.1983 జూన్ 15న శ్రీశ్రీ మరణించారు. ఈ సందర్భంగా కళాశాల ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ 41 వ వర్ధంతి కార్యక్రమానికి అధ్యక్షత వహించినటువంటి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్.కేశవరావు మాట్లాడుతూ శ్రీశ్రీ ప్రసిద్ధులైన శ్రీరంగం శ్రీనివాసరావు తెలుగు సాహిత్యంలో ఒక మైలురాయిగా నిలిచిపోయినటువంటి కవి అని, మహాప్రస్థానం, మరో ప్రస్థానం, సిరిసిరి మువ్వా శతకం, ప్రాస క్రీడలు, చరమరాత్రి, ఖడ్గ సృష్టి వంటి పలు రచనలతో తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిపోయారని ,కదిలేది కదిలించేది నడిపేది నడిపించేది పెను నిద్దర వదిలించేది మును ముందుకు నడిపించేది కవిత్వమని కవిత్వాన్ని నిర్వచిస్తూ, పదండి ముందుకు పదండి త్రోసుకు పోదాం పోదాం పైపైకి అంటూ తన కవితల ద్వారా సాహితీ లోకాన్ని చైతన్య పరిచాడని కీర్తిస్తూ శ్రీ శ్రీ కవితలు చదివి వినిపించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగు శాఖ అధ్యక్షురాలు డాక్టర్ రేచర్ల శ్రీలక్ష్మి మాట్లాడుతూ శ్రీరంగం శ్రీనివాసరావు గారు మహాకవి అని తిక్కన,వేమన, గురజాడ వంటి కవులను తన కవిత్రయం అని కీర్తించాడని, మహాప్రస్థానం రచనతో తెలుగు సాహిత్యంలో ఒక సంచలనాన్ని తీసుకొచ్చారని, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, విప్లవ రచయితల సంఘం అధ్యక్షుడిగా సాహిత్యానికి ఎనలేని సేవలు చేశారని, అనంతం అనే ఆత్మకథ ద్వారా తన జీవితంలోని మలుపులను సంఘటనలను తెలియజేశారని,వ్యక్తి కి బహువచనం శక్తి అని, 1930 వరకు తెలుగు సాహిత్యం నన్ను నడిపించింది ఆ తర్వాత నుంచి నేను సాహిత్యాన్ని నడిపిస్తున్నాను అని సగర్వంగా ప్రకటించుకోగలిగినటువంటి గొప్ప కవి శ్రీ శ్రీ అని కొనియాడారు .ఈ కార్యక్రమంలో కళాశాల మాథ్స్ విభాగాధిపతి షేక్ వలీఖాన్, లైబ్రేరియన్ డా. వి. స్వామి నాయుడు, కామర్స్ విభాగాధిపతి డాక్టర్ జి. ఈరన్న, కెమిస్ట్రీ అధ్యాపకులు పి. భాస్కర్, కామర్స్ అధ్యాపకురాలు డి. హైమవతి,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచ్ పిర్యాదుపై చెరువు తనికీ చేసిన సబ్ కలెక్టర్ కామర్

## -యస్ యల్ ఆర్ లో తామర చెరువుగా ఉన్నట్లు గుర్తింపు

## -బోనంగి చెరువుగా వుంటే ఆధారాలు చూపించండి



**కొత్తూరు, జూన్ 15, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం కర్లెమ్మ రెవిన్యూ సర్వే నెంబర్ 190 లో నేతాజీ నగర్ కాలనీ సమీపంలో ఉన్న చెరువును టెక్కలి సబ్ కలెక్టర్ నూరల్ కామర్ శనివారం పరిశీలించారు.రెవిన్యూ రికార్డుల్లో ప్రభుత్వ చెరువుగా పేర్కొన బడిన తామర చెరువును కొంతమంది ఆక్రమించు కొంటున్నారని దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని కర్లెమ్మ సర్పంచ్ లోతుగెడ్డ భగవాన్ దాసు నాయుడు, మాజీ సర్పంచ్ ఎద్దు కన్నం నాయుడు, గ్రామానికి చెందిన మరికొంత మంది ఎన్నికల ముందు సబ్ కలెక్టర్ నూరల్ కామర్ కు పిర్యాదు చేశారు. పిర్యాదు పై స్పందించిన సబ్ కలెక్టర్ శనివారం చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు. తామర చెరువు కాదని బోనంగి చేరువని భామిని మండలం సోలికిరి గ్రామానికి చెందిన కొంతమంది సబ్ కలెక్టర్ కు తెలియజేయగా ఆయన రెవిన్యూ రికార్థులను పరిశీలించారు. యస్ యల్ ఆర్ లో ఆడంగులు పరిశీలించగా అందులో తామర చెరువుగా నమోదై ఉందన్నారు. జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసిన సోలికిరి గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ తామర చెరువుగా ఉంటే ఆధారాలు తీసుకు రావాలని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు.ఇటీవల జరిగినరీ సర్వే లో సోలికిరి గ్రామస్తులు తమకు అనుకూలం గా తామర చెరువుగా నమోదు చేసుకొన్నట్లు వెళ్ళడైంది. గ్రామ సర్వేయర్, వి ఆర్ ఓ లు సబ్ కలెక్టర్ కు పంపిన నివేదిక లో తామర చెరువుగా పేర్కొన్నారు.సబ్ డివిజనల్ సర్వేయర్ జనార్ధనరావు రికార్డులు పరిశీలించి తామర చెరువుగా నమోదై ఉన్నట్లు సబ్ కలెక్టర్ వివరించారు.రెవిన్యూ రికార్డులు పరిశీలించి నివేదిక పంపించాలని వీఆర్వో కు మంద లించారు. సబ్ కలెక్టర్ పర్యటన లో తహసీల్దార్ యం వి వి ప్రసాద్, డివిజనల్ సర్వేయర్ జనార్ధనరావు, డెప్యూటీ తహసీల్దార్ సత్యన్నారాయణ, మండల సర్వేయర్, సిబ్బంది పాల్గొన్నారు.

# కేసు పూర్తికా కుండానే శిధిలావస్థకు చేరుకున్న లక్ష్మింపేట కోర్టు భవనం




**వంగర, జూన్ 15, మేజర్‌న్యూస్:** వంగర మండలంలోని కూడాలక్ష్మింపేటలో 2014 లో ప్రత్యేక కోర్టునిర్మించారు. ప్రారంబించారు. ఆ కోర్టులోనే ప్రస్తుతం కేసు నడుస్తుంది.ఈ కేసు కోర్టులో నడుస్తున్నప్పటికీ, 12 ఏళ్లుగా వాయిదాల పర్వంతో కేసు నడుస్తూ వచ్చింది, తప్ప ఇంతవరకూ విచారణ ప్రారంభం కాలేదు. అయితే కోర్టు భవనం శిదిలా వస్థకు చేరుకొంది. కోర్టుభవనంలో లేవట్రీలు, బాత్ రూమ్స్, అన్నియు పూర్తిగా పాడయ్యాయి. అంతే కాకుండా కోర్టు హాలులో సౌకర్యాలు సక్రమంగా లేకపోవటం, లోపల టేబుల్లన్నియు పాడై ఎందుకూ పనికి రాకుండా ఉన్నాయి. కోర్టు కు హాజరయ్యే,కోర్టు సిబ్బంది, లాయర్లు, ముద్దాయిలుకు అవసరమైన కోర్టుబయట ఉన్నటు వంటి బాత్రమ్స్, తదితర అక్కడ నిర్మించినటువంటి వన్నియు పూర్తిగా శిదిలా వస్తుకు చేరుకొని ఉపయోగ కరంగా లేక వృర్ధంగా పడున్నాయి. కోర్టుహాలు శిధిలమై, కోర్టు చుట్టూ చెట్టూ, చేమలు, చెత్తా చెదారంతో ఉంది. అంతే కాకుండా వర్షంకురిస్తే కోర్టు చుట్టూ ఒంద్రు బురదతతో కనీసం కోర్టు హాలు లోకి వెల్లటానికి కూడా వీలులేకుండా, నిందితులు కేసువాయిదా రోజులో పలకువెళ్ళేందుకు కుడా త్రోవలేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. కోర్టు భవనం నిర్మించినపుడు ఏర్పాటు చేసిన మౌళిక సదుపాయాలు అన్నియు పాడైయ్యాయి. ఒక్క కోర్టు వాయిదా ఉన్న రోజు తప్ప తతిమా రోజుల్లో అకోర్టును శుభ్రంగా చేసే టట్లు చూస్తే ఈ రోజు కోర్టు పరిస్థితి ఈ విధంగా ఉండక పోయేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. కోర్టు లేని రోజుల్లో ఎవ్వరూ పట్టించుకోక పోవటం వల్ల కోర్టు భవనం, భవనంలోపల అప్పటి ఏర్పాటు చేసిన మౌళికవసతులు పాడై సక్రమంగా లేకపోవటం కనిపిస్తుంది. 12 ఏళ్లు దాటిన పుటకే ఈ భవనం పరిస్థితి ఈ విధంగా తయారైంది. ఇప్పటి వరకూ వాయిదాలు తోకేసు నడుస్తున్నట్లు తెలిసింది. మండలంలో లక్ష్మింపేట గ్రామంలో బీసీలు, దళితుల మధ్య భూ వివాదం వల్ల నెలకొన్న కక్షల నేపథ్యంలో 2012 జూన్ 12న జరిగిన దాడుల్లో ఐదుగురు దళితులు మృతి చెందిన విషయం తెలిసిందే. అప్పట్లో దళిత ప్రజా సంఘాలు ఆందోళనలు నిర్వహించి, సంఘటన జరిగిన లక్ష్మీపేటలోనే ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి విచారణ చేపట్టాలని పట్టుబట్టాయి. దీనికి ప్రభుత్వం అంగీకరించి, అదనపు జిల్లా సెషన్స్, ప్రత్యేక న్యాయస్థానాన్ని మంజూరు చేసింది. ఈ మేరకు భవన నిర్మాణాలు చేపట్టిన అనంతరం వాటిని 2014లో అప్పటి హైకోర్టు న్యాయమూర్తి శేషసాయి ప్రారంభించారు. ప్రస్తుతం ఈ కోర్టు భవనానికి అవసరమైన మరమ్మతులు మౌలిక వసతులు కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## బడికి పోతా కార్యక్రమం విజయవంతం చేయాలి



**తెర్లాం, జూన్ 15, మేజర్‌న్యూస్:** నేను బడికి పోతా అన్న కార్య క్రమం విజయ వంతం చేయాలనీ మండల విద్యా కమిటీ పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన నేను బడికి పోతా కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం పి.డి. ఓ మధుసూదన రావు మాట్లాడుతూ స్కూల్ తెరచి మూడు రోజులు కావొస్తోంది అని బడి బయట పిల్లలు గుర్తించి బడికి వచ్చేవిధనంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. అలాగే తహశీల్దార్ బి. రాజ్య లక్ష్మి మాట్లాడుతూ బడి బయట ఎంత మంది ఉన్నారని సర్వే చేసి వారిని తక్షణమే బడికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అలాగే మండల విద్యా శాఖాధికారి జె. త్రినాథ్ రావు మాట్లాడుతూ పిల్లలు శత శాతం స్కూల్ కు వచేవిధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎం. ఈ.వో.-2 ఆర్. పాపా రావు స్థానిక జడ్పీ హెచ్ఎస్ హెచ్ఎం ఎం ఈశ్వరరావు సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు భగవద్గీత పుస్తకాలు



**రామభద్రపురం, జూన్ 15, మేజర్‌న్యూస్:** మండలం లోని నాయుడువలస పాఠశాల విద్యార్థులకు శనివారం కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు ఆధ్వర్యంలో నాగభూషణం ఉపాధ్యాయులు రెడ్డి వేణు, రాజ శేఖర్ లు భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. బొబ్బిలి గాయత్రి జూనియర్ కాలేజ్ వ్యవస్థాపకులు కే పోల గోవిందనాయుడు జ్ఞాపకర్థం కుటుంబ సభ్యులు భగవద్గీత పుస్తకాలను పాఠశాలకు అందించారనితెలియచేశారు శ్లోకాలకు తెలుగు భావంకూడా పుస్తకాల్లో వున్నదని విద్యార్థులు కనీసం తెలుగులో ఉన్న భావాన్ని చదివి అర్థం చేసుకుని మంచి విలువలను పెంపొందించుకోవాలని కోరారు. కార్యక్రమంలో రవికుమార్, సివ్వన్నాయుడు, కృష్ణం నాయుడు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి చేస్తాను

### ఎమ్మెల్యే కేఎస్ ఎన్ రాజు



**రావికమతం, జూన్ 15, మేజర్‌న్యూస్ :** ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం తోనే చోడవరం నియోజకవర్గం అభివృద్ధి ముడిపడి ఉందని ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు తెలిపారు. మండల కేంద్రంలో సబ్సిడీపై విత్తనాల పంపిణీ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంత భూములకు సుజల స్రవంతి ద్వారా సాగునీరు అందించేందుకు గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడుచే శంకుస్థాపన చేయడంతో పాటు పనులు కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. తర్వాత వచ్చిన ప్రభుత్వం ఈ పథకం పనులు పట్టించుకోకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయినని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి ప్రాధాన్యతగా ఈ పథకం పూర్తి చేయాలని ముఖ్యమంత్రిని కోరుతాను అని తెలిపారు. అలాగే గంధవరం లో తన హయాంలో మంజూరైన విత్తన పరిశోధన కేంద్ర పనులు కూడా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తి చేయలేదన్నారు. ఈ పథకం కూడా పూర్తి చేసి మేలైన వంగడాన్ని రైతులకు అందజేస్తానని హామీ ఇచ్చారు మండల వ్యవసాయ అధికారిని రూప అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో. సూపర్ సర్పంచ్ గెంజిమోది నాయుడు, సూపర్ ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు, గొంప ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు రాజాన కొండ నాయుడు, జనసేన పార్టీ నాయకులు గెంజి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోటలో యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్య పనులు

### సూర్య దినపత్రిక వార్తకు స్పందన



**రావికమతం, జూన్ 15, మేజర్‌న్యూస్:** కొత్తకోట లో పారిశుధ్య పనులు శనివారం యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. డిపిఓ శిరీష రాణి శుక్రవారం గ్రామంలో పర్యటించిన నేపథ్యంలో డ్రైనేజీలు మూసుకుపోయి ఇబ్బంది పడుతున్నామని ప్రజలు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. సూర్య దినపత్రికలో ప్రచురితమైన ఈ కథనానికి స్పందించిన పంచాయతీ సిబ్బంది పారిశుధ్య పనులు చేపట్టారు.

## సంతబొమ్మాలి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గౌరీ శంకర్ రెడ్డి



**సంతబొమ్మాలి, జూన్17, మేజర్‌న్యూస్:** సంతబొమ్మాలి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం సీనియర్ జర్నలిస్ట్ కర్రి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో సంతబొమ్మాలి లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రింట్ మీడియా ప్రతినిధులు హాజరయ్యారు. ఏకగ్రీవంగా కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గానికి అధ్యక్షులుగా దూపాన గౌరీ శంకర్ రెడ్డి ( సాక్షి), కార్యదర్శిగా పాండవ సంతోష్(ఆంధ్రపత్రిక), ఉపాధ్యక్షునిగా సూరాడ జోగారావు (ప్రజాశక్తి), కోశాధికారిగా పోకల నగేష్ శర్మ (ఆంధ్రప్రభ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ పాత్రికేయుల హక్కులు సంక్షేమం కోసం పాటుపడునట్లు తెలిపారు. కొన్ని తీర్మానాలు చేసుకున్నారు. ఎన్నికైన కార్యవర్గానికి సభ్యులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నూతన కార్యవర్గం ఎంపీడీవో ఉమా సుందరిని మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ కార్యక్రమంలో సభ్యులు సీరపు రవికుమార్ (ఈనాడు), పిరియా చంద్రశేఖర్ (వార్త), మణిపాత్రుని శ్రీనివాస్ (ఆంధ్రజ్యోతి), బైపల్లి భీమారావు (విశాలాంధ్ర) , లోపింటి ప్రసాద్ రెడ్డి (సూర్య), సదా శివ (ప్రజాశక్తి), జనెల భానుప్రకాష్ (పెన్ పవర్), గుడియ్యా షణ్ముఖరావు(నేడు న్యూస్) పాల్గొన్నారు.

## నగర ప్రజలకు ఫాదర్స్ డే శుభాకాంక్షలు

### నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



**విశాఖపట్నం, జూన్ 15, మేజర్‌న్యూస్:** ఈ ప్రపంచంలో తమ పిల్లలు విజయాన్ని సాధించినప్పుడు పదిమందికి గొప్పగా చెప్పుకునే వ్యక్తి, ఓడినప్పుడు భుజాలను తట్టి ధైర్యం చెబుతూ దగ్గరకు హత్తుకునే వ్యక్తి ఒక్క నాన్నే నని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఏటా జూన్ 3వ ఆదివారం పితృ దినోత్సవం జరుపుకుంటామని ఈ సంద ర్భంగా నగర ప్రజలకు ఫాథర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. తమ పిల్లలను ఉన్నత మైన స్థితికి తీర్చిదిద్దేందుకు తండ్రి చేసే ప్రయత్నాన్ని విలువ కట్టలేమని, అమ్మ నవమాసాలు మోసి ప్రాణం పోస్తే, నాన్న తన పిల్లల జీవన గమనానికి నిరంతరం పాటుపడతాడని, బిడ్డల కొరకు తాను కరుగుతూ ఇంటికి వెలుగునిచ్చే మహోన్న తమైన వ్యక్తి నాన్నని, తప్పటడుగులను సరిదిద్ది బిడ్డలకు భవిష్యత్తు కోసము తపన పడే నిస్వార్థపు వ్యక్తి నాన్నని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా నగరంలో ఉన్న ప్రజలు పితృ దినోత్సవ వేడుకలను ప్రతి వెంట ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ ప్రజలకు పితృ దినోత్సవ శుభాకాంక్షలను ఆమె తెలియజేశారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు

### -జిల్లాలోని ప్రధాన మసీదులు, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు
### -ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగ జరుపుకోవాలి
### - జిల్లా ఎస్పీ శ్రీ కె.వి. మురళీకృష్ణ



**అనకాపల్లి, జూన్ 15, మేజర్‌న్యూస్:** ముస్లిం సోదరులు ఈ నెల 17 న బక్రీద్ పండుగ జరుపుకోనున్న నేపథ్యంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి.ముర ళీకృష్ణ జిల్లా పోలీస్ యంత్రాం గాన్ని అప్రమత్తం చేసి, ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండగ జరుపుకునే విధంగా జిల్లా వ్యా ప్తంగా పోలీసులు కట్టుదిట్ట మైన బందోబస్తు ఏర్పాట్లు చేయా లని శనివారం ఒక ప్రకటనలో ఆదే శించారు. గోవులను ఒక చోట నుండి మరొక చోటుకు తరలించే క్రమంలో తగిన ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండవలెనని, లేనిచో చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడునని అన్నారు. గోవులను వధించడం పూర్తిగా నిషిద్ధమని, చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే, అట్టివారిపై కఠిన శిక్ష పడేలాగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా గోవుల రవాణాపై నిరంతరం గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. మతసామరస్యానికి భంగం కలిగించే విధంగా ఎవరైనా రెచ్చగొట్టే ప్రసం గాలు చేసినా, సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టినా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ హెచ్చరించారు. బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో ఏదైనా అవాంఛనీయ సంఘటనలు ఉత్పన్నమయ్యే పరిస్థి తులు ఉంటే, ప్రజలు వెంటనే అప్రమత్తమై అనకాపల్లి పోలీసు వాట్సాప్ నెంబర్ 9440904229కు సమాచారాన్ని అందించాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## డిఎస్సీ అభ్యర్థులకు ఆల్ ద బెస్ట్

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**భీమునిపట్నం, జూన్ 15, మేజర్‌న్యూస్:** విద్యతోనే సర్వతో ముఖాభివృద్ధికి నాంది అని, చదువే వ్యక్తి వికాసానికి, రాష్ట్ర అభివృద్ధికి పునాది అని గమనించిన మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపాధ్యాయ పోస్టుల భర్తీతో పాలనకు శ్రీకారం చుట్టారని తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డిఎస్సి అభ్యర్థులు గత ఐదేళ్లుగా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఉపాధ్యాయుల భర్తీ ప్రకటన మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో వెలువడిందని, ప్రతీ ఒక్కరూ బాగా చదివి మీ కళలను సాకారం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా డిఎస్సి కోసం ప్రిపేరు అవుతున్న అభ్యర్థులకు గంటా నూకరాజు ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఇంకా భవిష్యత్తులో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో అనేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వెల్లువెత్తే అవకాశం ఉందని అన్నారు. వైకాపా ఐదేళ్ల పాలనలో చదువుకున్న యువతీయువకులు సర్వం కోల్పోయారని ఉద్యోగాలు లేక, ఉపాధి అవకాశాలు లేక చెడు అలవాట్లకు బానిసలుగా మారి తప్పుదోవ పట్టాల్సిన పరిస్థితులు వైకాపా పాలకులు తీసుకువచ్చారని అన్నారు. కానీ రాష్ట్ర ప్రజలు ఈ రాష్ట్రానికి ఏమి కావాలని కోరుకున్నారో..? అది ఎవరితో సాధ్యపడుతుందో గమనించి సార్వత్రిక ఎన్నికల్లో ఎవరూ ఊహించని తీర్పు ఇచ్చారని అన్నారు. ప్రజలందరూ ముక్తకంఠంతో ఇచ్చిన కూటమి గెలుపుతో రాష్ట్రం ముఖచిత్రం మారబోతుందని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు, నరేంద్ర మోదీ, పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉంటారని గంటా నూకరాజు ఆశాభావం వ్యక్తం చేసారు.

## జయశంకర్‌కు నిత్యవసర వస్తువులు అందచేత



**తగరపువలస, జూన్ 15, మేజర్‌న్యూస్:** తగరపువలస, సత్యనారాయణ పేట వాస్తవ్యులు బుడుమూరి జయశంకర్ వాచ్ మేన్ గా పనిచేసి జీవనం సాగిస్తు న్నారు. ఈయనకు కొద్ది రోజులు క్రితం యక్సిడెంట్ అయి జీవనోపాధి కోల్పో యారు. ఈయనకు భార్య, ఇద్దరు పిల్లలు విషయం తెలిసిన వెంపాడ శ్రీనివా సరెడ్డి గంటా శారదమ్మకు తెలియజేయగా గంటా శారద హెల్పింగ్ హేం డ్స్ ద్వార నెలకు సరిపడ నిత్యావసర వస్తువులు అందజేశారు. ఇంకా ముందు ముంగాదు ఈ కుటుంబ సభ్యులకు ఏ అవసరమైన సహాయం చేద్దాం అని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంపాడ శ్రీనివాసరెడ్డి, గిడుతూరి ప్రసాద్ పాల్గొన్నారు.

### ఘనంగా వైసీపీ అధ్యక్షుడు
## లక్ష్మణరావు జన్మదిన వేడుకలు



**పద్మనాభం, జూన్ 15, మేజర్‌న్యూస్:** మండలంలో కోరాడ గ్రామంలో మండల వైసీపీ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు జన్మదిన వేడుకలను గ్రామ నాయకులు, కార్యకర్తలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్ ను తనతో పాటు సోదరుడు రాము కూడా కట్ చేసారు. అనంతరం ఎంపీపీ రాంబాబు, వైస్ ఎంపీపీ రాజేశ్వరి ,సర్పంచులు, ఎంపీటీసీలు లక్ష్మణరావుకి,అన్న రాముకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పామాయిల్ సాగుతో రైతుకు మేలు

### -దళారీ వ్యవస్థ లేని ఏకైక పంట -నేరుగా రైతు ఖాతాలో సొమ్ము జమ
### -5 సంవత్సరాల్లో 5 లక్షల హెక్టార్లలో పామాయిల్ పంట లక్ష్యం -పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ సంస్థ వైస్ ప్రెసిడెంటు మల్లేశం పూల



**దేవరాపల్లి, జూన్ 15, మేజర్‌న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 5 సంవత్సరాల్లో భారతదేశంలో 5 లక్షల హెక్టార్లలో పామాయిల్ పంటను సాగు చెయ్యాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ సంస్థ వైస్ ప్రెసిడెంటు మల్లేశం పూల పేర్కొన్నారు. మలేషియా, ఇండేనేషియాకి సమాంతరంగా ప్రస్తుతం మన దేశంలోని 12 రాష్ట్రాల్లో తమ సంస్థ సహకారంతో సుమారు 50 వేల మంది రైతులు 80 వేల హెక్టార్లలో పామాయిల్ పంటని సాగుచేస్తున్నారన్నారు. దేవరాపల్లిలో కిలపర్తి భాస్కరరావు తదితర రైతులు సాగు చేస్తున్న పామాయిల్ తోటల్ని ఆయన తన బృందంతో కలిసి శనివారం పరిశీలించారు. మొక్క చనిపోకుండా తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటు పంట దిగుబడిని పెంచుకోడానికి అవసరమైన మెలకువల్ని ఆయన రైతులకు సూచించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్లో 80 శాతం, తెలంగాణాలో 15 శాతం, మిగతా రాష్ట్రాల్లో కేవలం 5 శాతం ఈ పంటను పండిస్తున్నారన్నారు. ప్రస్తుతం పెద్దాపురం, కృష్ణాపురంలో పామాయిల్ నూనె శు ద్ధి కర్మాగారాలున్నాయన్నారు. అరుణాచలప్రదేశ్లో జూలైలో మరో కర్మాగారం ప్రారంభమవుతుందన్నారు. తెలంగాణా, కర్ణాటక, మిజోరాం, అస్సాం రాష్ట్రల్లో మరికొన్ని కర్మాగారాలను నెలకొల్పుతామన్నారు. నేషనల్ మిషన్ ఎడిబుల్ ఆయిల్స్ పథకం ద్వారా స్వయం సమృద్ధి (వంట నూనెల అభివృద్ధి) సాధనలో భాగంగా పామాయిల్ పంట సాగుని ప్రోత్సహం అందుతోందన్నారు. తద్వారా వంటనూనె గురుంచి ఇతర దేశాల పై ఆధారపడకుండా ప్రతి హెక్టారుకి 4 టన్నుల నుంచి 20 టన్నుల వరకు పామాయిలు దిగుబడి వస్తుందన్నారు. మిగతా నూనె గింజల్ని సాగు చేస్తే కేవలం 500 కేజీలు మించి దిగుబడి రాదన్నారు. దళారులు లేని ఏకైక పంట ఆయిల్పాం గుర్తించబడిందన్నారు. వ్యవసాయ రంగంలో ఈ పంటను సాగుచేసే రైతుకి 75.25 శాతం పంట చేతికందే ఏకైక పంట ఇదేనన్నారు. తమ కొనుగోలు కేంద్రానికి గెలలు విక్రయించిన 14 రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాలోకి ప్రభుత్వం నిర్ణయించిన ధర ఆధారంగా నగదుని జమ చెయ్యడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం టన్ను ధర రూ.13,284 లు ఉందన్నారు. దీని మన దేశీయ అవసరాలు తీరుతాయన్నారు. రైతుల కోరిక మేరకు పామాయిల్ గెలల కొనుగోలు కేంద్రాలను అదనంగా పెట్టడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ సంస్థ వైస్ ప్రెసిడెంటు మల్లేశం పూల స్పష్టం చేశారు. పామాయిల్ పంటను సాగు చేస్తున్న విధానంలో కిలపర్తి భాస్కరరావు అనుసరిస్తున్న విధానాన్ని ఆయన మెచ్చుకున్నారు. ఆయన వెంట సంస్థ జనరల్ మేనేజరు టి.వి.రమణ, అసోషియేజనరల్ మేనేజరు పట్టాభి రామిరెడ్డి, మేనేజరు చంద్రశేఖర్, కె.రమేష్, బి.వి.సురేష్ తదితరులన్నారు.

## బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించెందుకే ‘ నేను బడికి పోతా’

### జిల్లా విద్యా శాఖ అధికారిణి వెంకట లక్ష్మమ్మ



**అనకాపల్లి, జూన్ 15, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు బడి బయట పిల్లలను నెవెర్ ఎన్రోల్డ్ లను గుర్తించి “నేను బడికి పోతా” ఎన్రోల్మెంట్ డ్రైవ్ ద్వారా పాఠశాలలో నమోదుకు గాను జిల్లాలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ కమిటీ సమావేశం చైర్మన్ ఎం వెంకట లక్ష్మమ్మ వారి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా పంచాయితీ అధికారి శిరీష రాణి, కమిటీ సభ్యులు హజరైయ్యారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మెన్ వెంకట లక్ష్మమ్మ మాట్లాడుతూ మండల విద్యా శాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు జారిచేసి రోజువారీ కార్యాచరణ ప్రణాళికతో ఉత్తర్వులు, విడుదల గూర్చి చర్చించారు. జిల్లా, మండల స్థాయి హేబిటేషన్ కమిటీలు ఆధ్వర్యంలో నెల రోజులు డ్రైవ్ ఈ నెల 13 నుంచి జూలై 12 వరకు నిర్వహణ కొరకు తప్పనిసరిగా మీ మండల ఎంపిడిఓని సమన్వయం చేసుకుంటూ జారీ చేసిన ఉత్తర్వులోని 10 సభ్యులతో కూడిన కమిటీ సీఆర్పిలు, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిటెంట్స్ తో తప్పనిసరిగా ఈ డ్రైవ్ కి సబంధించిన సమన్వయ సమావేశం నిర్వహించాలని సూచించారు. ఈ డ్రైవ్ కి సంబంధించిన ఫ్లెక్సీలను, బ్యానర్లను స్టేట్ వారు పంపించియున్నారని, ఈ డ్రైవ్ కంప్లీట్ అయ్యే వరకు తప్పనిసరిగా అడ్మిషన్స్, కాంపెయిన్స్ షెడ్యూల్ లో ఇచ్చిన రోజూ వారీ కార్యక్రమంలో ఈ బ్యానర్ ని యూస్ చేయవలెనని సూచించారు. ఈ డ్రైవ్ కి సంబంధించి మండలం స్థాయి కమిటీ నిర్వహించిన మంచి ఫొటోలన తప్పనిస రిగా ఆఫీషల్ వాట్సాప్ గ్రూప్లో కనీసం 2 ఫొటోస్ మంచివి పంపవలెనన్నారు. అంతే కాకుండా మండల స్థాయి కమిటీ హాజరు కూడా తప్పనిసరిగా తీసుకొని గ్రూప్ లో పోస్ట్ చేయవలెనని తెలియజేసారు. డే వైస్ ఎన్రోల్మెంట్ వివరాలను నమోదు చేయుటకు స్టేట్ వాళ్ళు గూగుల్ స్ప్రెడ్ షీట్ ఇచ్చియున్నారని, అది కూడా మీకు షేర్ చేయడం జరుగుతుందన్నారు. ఎస్పిడి ఆర్డర్స్ ఇప్పటికే ఇమెయిల్, వివిధ వాట్సాప్ గ్రూప్స్ ద్వారా పంపించడం జరిగిందన్నారు. ఈ డ్రైవ్ ని నెల రోజులు 100% బడి ఈడు పిల్లల్ని బడి లో చేర్పించే విధంగా చర్యలు తీసుకొని ఈ డ్రైవ్ ని విజయవంతం చేయాలని కొరడమైనది.

# చదువుతోనే ఉన్నత భవిష్యత్తు సాధ్యం

### విద్యార్థులకు ఎంపీ శ్రీభరత్ సూచన

**విశాఖపట్నం, జూన్ 15, మేజర్‌న్యూస్:** నేటి యువతే దేశ, రాష్ట్ర అభివృద్ధికి కీలకమని, చదువుతోనే అది సాధ్యపడుతుందని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం శ్రీ భరత్ విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు. ఎతిహాద్ ముస్లిం కమ్యూనిటీ వెల్ఫేర్ సొసైటీ (ఈఎంసీ) విశాఖపట్నం ఆధ్వర్యంలో అర్హులైన, వెనుకబడిన విద్యార్థులకు వార్షిక స్కాలర్షిప్ ల పంపిణీ కార్యక్రమం శనివారం వెంకోజిపాలెం సీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భరత్ విద్యార్థులతో ఇంట్రాక్ట్ అయ్యారు. వారి భవిష్యత్తు కార్యాచరణపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలను ముఖ్యంగా ఆడపిల్లలను చదివిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. పిల్లల ఉన్నత భవిష్యత్తుకై వారు ఎంచుకున్న రంగంలో ప్రోత్సహించాలని సూచించారు. పేద ముస్లిం విద్యార్థులను ప్రోత్సహించే దిశగా ప్రతి ఏటా స్కాలర్షిప్ లు అందిస్తున్న ఎతిహాద్ ముస్లిం కమ్యూనిటీ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులను ఎంపీ శ్రీభరత్ అభినందించారు. మరో అతిథి తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ పేదరికాన్ని జయించాలన్న... ఉన్నత స్థానం సాధించాలన్న... చదువుతోనే సాధ్యపడుతుందన్నారు. సొసైటీ అధ్యక్షులు ఐ.హెచ్. ఫరూకి మాట్లాడుతూ సొసైటీ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని, అందులో భాగంగా ప్రతి ఏటా పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు పంపిణీ చేస్తున్నామన్నారు. గత



ఏడాది ఒక్కొక్క విద్యార్థికి పదివేల రూపాయల చొప్పున 118 మందికి అందించామని, ఈ ఏడాది 130 మంది విద్యార్థులకు పదివేల రూపాయల చొప్పున ఇచ్చామని చెప్పారు. భవిష్యత్తులో నగదును పెంచి మరింత ఎక్కువ మందికి ఇచ్చేందుకు కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి జాఫర్ హుస్సేన్, కోశాధికారి రియాజ్ ఖాన్, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘాట్ రోడ్డు క్షతగాత్రులను పరామర్శించిన ఎంపి సీఎం రమేష్

### మెరుగైన చికిత్స అందించాలని అధికారులకు ఆదేశం



**అనకాపల్లి, జూన్ 15, మేజర్‌న్యూస్:** పాడేరు ఘాట్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, పలువురు గాయపడిన విషయ విదితమే. ఎంపి సీఎంరమేష్ అనకాపల్లి పర్యటనలో బాగంగా గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను హాస్పటల్ కు వెళ్లి స్వయంగా పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించాలని హాస్పటల్ మెడికల్ అధికారులను ఆదేశించారు. ఎంపి సిఎం రమేష్ మాట్లాడుతూ ఈ సంఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. మృతి చెందిన వారికి ప్రగాఢ సంతాపం వ్యక్తపరిచి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసారు. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. కాగా, బుధవారం పాడేరు లో జరిగిన మోదకొండమ్మ ఉత్సవాలకు అనకాపల్లి పార్లమెంట్ పరిధి అచ్యుతాపురానికి చెందిన ఎస్ ఎస్ వి సౌండ్సువారు స్టేజ్ లైటింగ్, సౌండ్ సిస్టం ఏర్పాటు చేశారు. ఉత్సవాల ముగింపు అనంతరం తిరుగు ప్రయాణంలో ఘాట్ రోడ్డులో వీరు ప్రయాణిస్తున్న లారీకి బ్రేక్స్ ఫెయిల్ అవడంతో ఒక్కసారిగా తిరగబడటంతో, దానిపై ప్రయాణిస్తున్న అచ్యుతాపురం, యలమంచిలి, చోడవరం ప్రాంతాలకు చెందిన లైటింగ్, సౌండ్ సిస్టమ్ ఏర్పటుకోసం పనిచేస్తున్న దినసరి కార్మికులు లోయలోకి పడిపోయి, వారిపై లైటింగ్, డెకరేషన్ సామాన్లు పడిపోవడంతో, ముగ్గురు చనిపోగా, మరో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉండటం బాధాకరమని అన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు తగిన ప్రభుత్వ సహాయం అందే విధంగా కృషి చేస్తానని సిఎం రమేష్ హామీ ఇచ్చారు.

### సీఎం రమేష్‌ను గజమాలతో
# సత్కరించిన దాడి సోదరులు

**అనకాపల్లి, జూన్ 15, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి తరపున అనకాపల్లి పార్లమెంట్ సభ్యునిగా అఖండ విజయం సాధించిన సీఎం రమేష్ ని శనివారం స్థానిక ఎంపీ కార్యాలయంలో అనకాపల్లి శ్రీశ్రీశ్రీ నూకాంబిక దేవస్థానం తరపున తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు దాడి రత్నాకర్, దాడి జైవీర్ ఆధ్వర్యంలో దేవస్థానం ఈవో ప్రసాద్, పూజారులతో కలిసి గజమాల, సాలువ, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### మిక్స్డ్ మార్షల్ ఆర్ట్స్‌లో
## మారేడుపూడి మగువకు గోల్డ్ మెడల్

### -కర్ణాటకలోని ఇండియా ఉమెన్స్ వుషూ లీగ్
### -కాంపిటేషన్ లో గోల్డ్ మెడల్



**అనకాపల్లి, జూన్ 15, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా, మండలం మారేడుపూడి పంచాయతీ తారకరామ కాలనీ, ఫిట్నెస్ బాక్సింగ్ క్లబ్ తరపున కోరుకొండ అరుణ జూన్ 10 నుండి 13 వరకు కర్ణాటక రాష్ట్రంలో బి వి వి సంఘ క్యాంపస్, విద్యగిరి, బగుల్ కోటె లో జరిగిన ఖేలో ఇండియా ఉమెన్స్ వుషూ లీగ్ ( మిక్స్ మార్షల్ ఆర్ట్స్ ) సీనియర్ కేటగిరి 70కేజీ కాంపిటేషన్ లో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా, అనకాపల్లి జిల్లా బాక్సింగ్ సంఘం అధ్యక్షులు మల్ల సురేంద్ర స్వగృహంలో కోరుకొండ అరుణాని అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా మల్ల సురేంద్ర మాట్లాడుతూ బాక్సింగ్ రంగంలో అనకాపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకొస్తున్నందుకు, ఆమెను అభినందించారు. ముందు ముందు ఇంటర్నేషనల్ స్థాయిలో బాక్సింగ్ రంగంలో అనకాపల్లి జిల్లాకి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని తెలియజేశారు. కోచ్ ఆర్ వెంకటేష్, దువ్వాడ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## హెూమ్ మినిస్టర్ వంగలపూడి అనితకు అభినందనలు

### రాష్ట్ర ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు: బంగారి వెంకటేశ్వరరావు



**కే కోటపాడు, జూన్ 15, మేజర్‌న్యూస్:** హెూం మినిస్టర్ గా వంగలపూడి అనిత కు రాష్ట్ర ఎస్సీ, ఎస్ టి ,గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ తరపున అభినందనలు తెలుపుతున్నామని, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బంగారు వెంకటేశ్వరరావు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలోని మాదిగ సామాజిక వర్గాన్ని గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవకాశం ఇవ్వడం మా అందరి అదృష్టంగా భావిస్తున్నాం. రాష్ట్రంలోని ఎస్సీ ,ఎస్టీ లందరూ రుణపడి ఉంటామన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, మంత్రి లోకేష్ కు, బంగారి వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

## రేవళ్లులో రాయితీ విత్తనాలు పంపిణీ

### - ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తా
### - ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు



**చోడవరం, జూన్ 15, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు దత్తత గ్రామం రేవళ్లు లో రైతులకు రాయితీ విత్తనాలను ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు చేతుల మీదగా శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని, గతంలో టిడిపి హయాంలో నిలచిపోయిన గ్రోయిన్ పనులను పూర్తి చేస్తానన్నారు. అనంతరం రైతులకు రాయితీ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ పెదబాబు, మాజీ జడ్పిటిసి సభ్యులు కనిశెట్టి మత్స్యరాజు, మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, సిరిపురపు రమేష్, ఓలేటి రాజు, స్థానిక టిడిపి నాయకులు, మండల వ్యవసాయ అధికారులు, టిడిపి కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయరూ

### స్వచ్ఛంద సేవకుడు ఆదినారాయణ



**ఆనందపురం, జూన్ 15, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం వేములవలస కూడలిలో నిరుపేదల కోసం అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయాలని తర్లువాడ గ్రామానికి చెందిన స్వచ్ఛంద సేవకుడు కోరాడ ఆదినారాయణ ఒక ప్రకటనలో కోరారు. ఈ మండలంలో 26 పంచాయతీలు ఉండగా విద్యా వాణిజ్యపరంగా వేములవలస కూడలేకేంద్ర బిందువు. రైతులు నిరుపేద కూలీలు తమ పనుల్లో వెళ్ళడానికి ఇక్కడే ఆశ్రయిస్తుంటారని తెలిపారు. ఈ మండలంలో దాదాపు 70 శాతం మంది నిరుపేదలే ఉన్నారు అన్నారు. సకాలంలో భోజనం అందక దప్పిక తీర్చుకోలేక దూరంగా ఉన్న తమ గ్రామాలకు వెళ్ళలేక అర్ధాకలి తో నెట్టుకొస్తున్నారు ఉత్తరాంధ్ర జిల్లాల నుండి ఇక్కడకు వచ్చే కొనుగోలుదారులు, అమ్మకం దారులు సకాలంలో సరైన భోజన సదుపాయం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని కొత్తగా ఏర్పాటు అయిన ప్రభుత్వం తప్పనిసరిగా వేములవలస కూడలిలో అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి నిరుపేదల ఆకలి తీర్చాలని కోరాడ ఆదినారాయణ కోరారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



**ఆనందపురం, జూన్ 15, మేజర్‌న్యూస్:** మండలంలోని శ్రీ సత్య సాయి ఆదర్శ గ్రామం గొట్టిపల్లి ఇంటిగ్రేటెడ్ సేవా మందిరంలో బాల వికాస్ విద్యార్థులకు స్థానిక భజన మండలి ఆధ్వర్యంలో శనివారం పలువురు సాయి భక్తులు సహకారంతో నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. దాతలు సాయి భక్తులు పీ ఎస్ ఎన్ మూర్తి, కొట్యాడ లక్ష్మణమూర్తి, బి ఎల్ రాజు సమకూర్చిన 200 నోటు పుస్తకాలు 40 మంది బాలవికాస్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం రుత్తల సన్యాసిరావు, మాజీ సర్పంచ్ కోరాడ నాయుడు బాబు, శ్రీ సత్యసాయి సేవా సంస్థలు విశాఖపట్నం జోన్ కోఆర్డినేటర్ మానాపురం సత్యసాయి కుమార్, ఆదర్శ గ్రామం కోఆర్డినేటర్ డబ్బీరు విజయ్ కుమార్, భజన మండలి కన్వీనర్ కోరాడ తమ్ము నాయుడు, కో- కన్వీనర్ డిపి రాజు, యూత్ కోఆర్డినేటర్ డి శరత్ కుమార్, బాల్ వికాస్ ఇంచార్జ్ డివి సంతోష్ కిరణ్,సేవాదళ్ కోఆర్డినేటర్ డి కార్తీక్,మహిళా సేవాదళ్ లాస్య, సీనియర్ ఉపాధ్యాయులు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.